

18వ వసంతంలోకి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్





బుధవారం 2 ఏప్రిల్ 2025 పేజీలు 11


# మానవ సేవే మాధవ సేవ

## ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్




అమీర్ పేట,మేజర్ న్యూస్: మానవ సేవే మాధవ సేవ అని మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.బికెగూడ పార్క్ వద్ద శ్రీనివాస సమాజ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసిన మధ్యాహ్న మిత భోజన పంపిణీ, చలివేంద్రాలను ఆయన మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ కేవలం పేరు కోసం కాకుండా నిజంగా పేదల ఆకలి తీర్చడానికి మిత భోజన పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.రుచితో పాటు నాణ్యతకు నిర్వాహకులు ప్రాధాన్యం ఇవ్వడం మానవ సేవ పట్ల వారి చిత్తశుద్ధిని కనబరుస్తోందన్నారు.గత 15 సంవత్సరాల నుంచి ప్రతి ఏడాది మిత భోజన దానం చేయడం స్ఫూర్తిదాయకమన్నారు.అందుకు సహకరిస్తున్న దాతలను కూడా ఎమ్మెల్యే ప్రశంసించారు.ఇందులో ప్రధాన భూమిక సీనియర్ సిటిజన్స్ పోషించడం మనసును హత్తుకునే విషయంగా అభివర్ణించారు.సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ నిర్వహించే నోట్ బుక్స్ పంపిణీ,హెల్త్ క్యాంప్ ల నిర్వహణ పేదలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని కొనియాడారు. వాటిని మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు సీనియర్ సిటిజన్స్ తమ ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలని కోరారు.కోవిడ్ సమయంలో కొందరిని కోల్పోవడం గుర్తొచ్చినప్పుడు మనసుకు బాధ కలుగుతుం దన్నారు .సీనియర్ సిటిజన్స్, ట్రస్ట్ సేవా కార్యక్రమాలకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమ ంలో అమీర్ పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,సనత్ నగర్,అమీర్ పేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి,హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్,డాక్టర్ లు స్మ్మ,ప్రియాంక,సీనియర్ సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షుడు దూబే,మాజీ అధ్యక్షుడు మాణిక్ రావ్ పాటిల్,సభ్యులు సహదేవ్ గౌడ్,కృాఎష్ణ దేవ్ గౌడ్,కృాష్ణా రెడ్డి,జె. పప్రాద్, శంకర్ ,రామలింగం,అనంతరెడ్డి,టస్ట్ మేనేజింగ్ ట్రస్టీ పార్ధ సారథి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కర్ణాకర్ రెడ్డి, ఖలీల్,గోపిలాల్ చౌహాన్,కూతురు నర్సింహ,బలరాం తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిలో ప్రోటోకాల్ రగడ

- ఎమ్మెల్యే దేవిరెడ్డి తీరుపై కార్పొరేటర్ రాగుల అసహనం
- గుట్టుచప్పుడు కాకుండా యుజిడి పైప్ లైన్ పనులకు శంఖుస్థాపన చేశారంటు ఆగ్రహం
- తాను మంజూరు చేయించిన పనులకు చెప్పకుండా కొబ్బరికాయ కొట్టాడంటూ ఆవేదన
- మూడు సార్లు ఎమ్మెల్యే అయినా విజ్ఞత కోల్పోయాడంటు ఆరోపణ
- మీడియా సమావేశంలో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కార్పోరేటర్ల మధ్య జరుగుతున్న ప్రోటోకాల్ రగడ మంగళవారం మరో మారు వెలుగు చూసింది. మంగళవారం ఉదయం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్‌సిఐ కాలనీలో యుజిడి పైప్ లైన్ పనులకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కొబ్బరికాయ కొట్టడం పట్ల స్థానిక కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీల వాసుల ఇబ్బందులను తొలగించేందుకు 55 లక్షల రూపాయల జిహెచ్ఎమ్‌సి నిధులతో ఎఫ్‌సిఐ కాలనీ నుండి ఆర్టీసి కాలనీ వరకు యుజిడి పైప్ లైన్ పనులను జలమండలి యండి ద్వారా మంజూరు చేయించానని అట్టి పనులకు త్వరలోనే మంత్రి శ్రీధర్ బాబును పిలిపించి శంఖుస్థాపన చేయిద్దామనుకున్నానని ఈ విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి గుట్టు చప్పుడు కాకుండా కొంత మందితో కలిసి మంగళవారం తనకు ఏ మాత్రం చెప్పకుండా కొబ్బరికాయ కొట్టడం విచారకరమన్నారు. మూడు సార్లు ఎమ్మెల్యే అయినా కూడా విజ్ఞత మరిచి స్థానిక కార్పోరేటర్‌ను అయిన తనకు ఏ మాత్రం సమాచారం ఇవ్వకుండా కొబ్బరికాయ కొట్టడం పట్ల పట్ల రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్యే దేవిరెడ్డి తీరుపై అసహనం వ్యక్తం చేశారు. నేను మంజూరు చేయించిన పనులకు నాకు చెప్పకుండా నా కాలనీలో కొబ్బరికాయ కొట్టడం

మిగతా 2లో

# ప్రతి పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పంపిణీ

## పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా చేపట్టిన సన్నబియ్యం పథకంలో భాగంగా కూకట్ పల్లి, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్, వెంకటేశ్వర నగర్ కాలనీలో పేదవారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందజేసే కార్యక్రమాన్ని బాలానగర్ ఏఎస్ఓ కళ్యాణ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. ప్రతి పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందచేయడం జరుగుతుంది అని అన్నారు. అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వం భరిస్తుంది అని అన్నారు. ఇది చరిత్ర లో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అని అన్నారు. పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని గాంధీ తెలియ చేశారు. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం ను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా లబ్ధిదారులకు ఉగాది పర్వదినం నుండి ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం రేషన్ దుకాణం ద్వారా పంపిణీ చేస్తున్న ఫోర్టీ ఫైడ్ బియ్యం లో ఐరన్ ,విటమిన్ బీ12, ఫోలిక్ ఆసిడ్ లు ఉన్నవి అని అన్నారు.

మిగతా 2లో

# దేశంలోనే ప్రప్రథమంగా పేదలకు సన్నబియ్యం పంపిణీ

## కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజ న్ పరిధిలోని ఉప్పరి గూడలోని సంజయ్ గాంధీనగర్ రేషన్ షాపులో మంగళవారం కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ ప్రారంభించి, లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లా డుతూ...గత 10 ఏళ్ళ బీఆర్ ఎస్ ప్రభుత్వం వల్ల రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నప్పటికీ, ఎన్నికల్లో పేదలకు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నారని కొనియాడారు. పేదలు కూడా మంచి అన్నం తినాలని, వారు ఆరోగ్యంగా ఉండాలనే మంచి ఉద్దేశ్యంతో సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ పథకాన్ని అమలు చేస్తున్నా రని చెప్పారు. సామాన్య ప్రజలకు ఆర్థిక భారాన్ని తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మరింత మెరుగు పరచడమే ఉచితంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమమని,ఇది దేశంలో ఎక్కడా అమలు కావడం లేదని, మన తెలం గాణ రాష్ట్రంలోనే ప్రప్రథమంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారన్నా రు. ఈ పథకం ద్వారా అర్హత గల నిరుపేద కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచి తంగా పొందేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృాఎద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొం దించబడిందన్నారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విజయ వంతంగా అమలు చేస్తుందని కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ శ్రీశైలం, కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, నాయకు లు బీకే శ్రీనివాస్, ఉమేష్ సింగ్, బాబు, బ్రమ్మ య్య,రత్నభూషణం, సోమయ్య, మధు, మౌసీన్,అరుణ్, రాము, సిరిగిరి రాజు తది తరులు పాల్గొన్నారు

# 'సర్వప్రాణి సమాజ్' సేవలు స్ఫూర్తిదాయకం

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం: నందికంటి శ్రీధర్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వేసవికాలంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి చలివేం ద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని బీఆర్ఎస్ నేత , ఎంబీసీ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. మంగళవారం మౌలాలి వెంకటేశ్వర నగర్ లో (కార్బన్ బస్ స్టాప్ వద్ద) 'సర్వప్రాణి సమాజ్' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...'సర్వప్రాణి సమాజ్' చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా ప్రతి వేసవి కాలం లో చలివేంద్రం ఏర్పాటు చేసి ఎండల్లో తిరు గుతున్న ప్రయాణికులకు చల్లటి మంచి నీరు అందిస్తున్న 'సర్వప్రాణి సమాజ్' సేవానిరతి ని నందికంటి శ్రీధర్ ప్రత్యేకంగా అభినందిం చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకు లు జి. సూర్యప్రకాష్,ముత్యం వెంకన్న గౌడ్, ఎం.రాంప్రదీప్, కేశెట్టి రాములు వి.శ్రీనివాస్ గౌడ్, వంశీ ముదిరాజ్, కె.వేణుగోపాల్,ప్రవీణ్, విజేందర్ రెడ్డి,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# రేషన్ షాప్ ద్వారా సన్న బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేసిన కార్పొరేటర్ సుజాత నాయక్

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సన్న బియ్యం పథకానికి ఎంతో ఆదరణ లభిస్తుందని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని రాజీవ్ శెట్టి నగర్, నందనవనం చౌక ధరల దుకాణం వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం లో పేదలకు అందించే రేషన్ బియ్యం నాణ్యత లోపంతో ఉండేవని, అట్టి బియ్యం పేదలు తినలేక దళారులకు అమ్ముకునే పరిస్థితి నెలకొందన్నారు. ఎన్నికల హామీకి కట్టుబడి ప్రభుత్వం పేదలకు రేషన్ ద్వారా సన్నబియ్యం అందించే పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు దేరంగుల కృాఎష్ణ, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,మమతా ,మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సీతాఫలమండి ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా జి. చంద్రశేఖర్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సోమవారం రోజు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం, సీతాఫలమండి సికింద్రాబాద్ కార్యవర్గ సమావేశం బీదల బస్తీ గ్రౌండ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ నూతన అధ్యక్షుడిగా జి. చంద్రశేఖర్ ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు జి. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాబోయే డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గార్ల జయంతికి సంబంధించిన ఏర్పాట్లు కొరకై చర్చించారు. అదే విధంగా నూతన కమిటీని నియమిస్తున్నట్లు ప్రకటించారు. తనపై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన కమిటీ సభ్యులుగా ఉపాధ్యక్షులుగా గడ్డం ప్రసాద్, ఏ.ఎస్. చలపతి గిరి, అంబాల రాజేశ్వర రావు, జి.వి. కృష్ణ, లలిత, గోవర్ధన్, ప్రధాన కార్యదర్శులుగా ఏ.ఎస్. సుధాకర్, ధనుష్ (బాబు), దిలీప్ కుమార్, పి. శివ ప్రసాద్, లక్ష్మి, కోశాధికారిగా పోతారం శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా జి. కిషోర్, ఏ.ఆర్. యశ్వంత్, ఎం. మనోజ్, జి. మహేష్, కార్యవర్గ సభ్యులుగా యశ్వంత్, వెంకటేష్, సాయినాథ్, రవికాంత్, సందీప్, కిరణ్ కుమార్‌లుగా నియమించారు.

# సినీ ప్రముఖ పేరిట 'యువ కళావాహిని' ఉగాది పురస్కారాలు ప్రదానం

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో 'సాంస్కృతిక బంధు' సారిపల్లి కొండలరావు సౌజన్యంతో యువకళావాహిని నిర్వహణలో 'విశ్వావసు -ఉగాది' వేడుకలు రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. తెలుగు భాష సినీసాహితీ ప్రభావం పై సదస్సు నిర్వహించారు. 'సినీప్రముఖ పేరిట' ఉగాది పురస్కారాలను ఈ సందర్భంగా ప్రదానం చేసారు.సినీగీత రచయిత సుద్దాల అశోక్‌తేజ(దాశరథి-డా.సి.నారాయణరెడ్డి సినీసాహితీపురస్కారం), డా. వీవీరామారావు(సముద్రాల-పింగళి పురస్కారం), ఆకెళ్ళ శివప్రసాద్( వేటూరి-సిరివెన్నెల) ,డా.వోలేటి పార్వతీశం (మల్లాది-దేవులపల్లి), డా.పి. రాజేంద్రకుమార్( ఆరుద్ర-ఆత్రేయ),ఎస్వీరామారావు(శ్రీశ్రీ-కొసరాజు)..ప ురస్కారాలను ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వీసీ డా.వెలుదండ నిత్యానందరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సారిపల్లి కొండలరావు సభాధ్యక్షత వహించారు. మామిడి హరిక్రిష్ణ పాల్గొన్నారు. అలనాటి ఆణిముత్యాలు శీర్షికన సినీసం గీత విభావరి జరిగింది. టి.బాలకామేశ్వరరావు, సురేఖా మూర్తి,సంధ్యావర్షిణి పాటలను మధురంగా ఆలపి ంచారు.కళావాచస్పతి లంక లక్ష్మీనారా యణ(యు వకళావాహిని-అధ్యక్షులు)ఈ వేడుకను సమన్వయం చేసారు.

# వనస్థలిలో ప్రోటోకాల్ రగడ

**మొదటి పేజి తరువాయి** :ఏ మాత్రం సబబు కాదని, ఇది ప్రజలు గమనిస్తారని, ప్రజా సంక్షేమం కోసం పోటీ పడి నేనేమి కొబ్బరి కాయ కొట్టనని, తనకు కాలనీల అభివృద్ధి, ప్రజా సంక్షేమం ముఖ్యమని మంగళవారం ఎఫ్‌సిఐ కాలనీలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధు యాష్కి ఓడిపోయినా కూడా ప్రజా సంక్షేమాన్ని కోరుతు కాలనీలలో తిరుగుతు ప్రజలకు అందుబాటులో ఉంటు అభివృద్ధికి సహకరిస్తు న్నారని ఇది జీర్ణించుకోలేని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అబధ్రతా భావానికి లోనై ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నాడని, ఇది ఎంత మాత్రం మంచిది కాదని కార్పోరేటర్ హితవు పలికారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 12 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించి వనస్థలి పురం డివిజన్‌లోని కాలనీలలో కావాల్సిన మౌలిక సదుపాయలు కల్పిస్తు న్నానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏ పార్టీ అయినా సరే అన్ని డివిజన్లకు సమానంగా నిదులు మంజూరు చేయించి ఎలాంటి పక్షపాతం లేకుండా పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరిస్తున్నారని ఇది గిట్టని సుధీర్‌రెడ్డి తానే మంజూరు చేయించినట్లు డబ్బా కొట్టుకోవడానికి ప్రోటోకాల్ విస్మరించి కొబ్బరికాయలు కొట్టడం మొదలు పెట్టారని కార్పోరేటర్ రాగుల విమర్శించారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఇప్పటికైనా విజ్ఞతతో ఆలోచించాలని, నూతన తెలుగు సంవత్సరంలో ఆయనకు మంచి బుద్దులు రావాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మా యాదవ్, హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్లు పాశం అశోక్‌గౌడ్, నేలపాటి రామారావు, కాలనీ నాయకులు సాయికిరణ్‌గౌడ్, భూపాల్‌రెడ్డి, హరీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పంపిణీ



**మొదటి పేజి తరువాయి** :ఇవి స్త్రీలకు, గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు అందరికి ఆరోగ్యపరంగా మంచి పోషకాలు లభిస్తాయన్నారు. పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు, దళారులు సైక్లింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ చేశారన్నారు. పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బందీగా అమలు చేసి పేదవారికి అండగా నిలువాలన్నారు. అర్హులైన నిజమైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందిస్తామన్నారు. రేషన్ బియ్యం అవసరం లేని వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మానవతా దృాఎక్పథంతో తిరిగి ఇస్తే నాలుగు పేద కుటుంబాలకు అండగా నిలిచే వారు అవుతారు అని అన్నారు. రేషన్ బియ్యం దుర్వినియోగం కాకుండా నిజమైన లబ్ధిదారులకు అందేలా చూడలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, గణేష్ ముదిరాజ్, నాయి నేనీ చంద్రకాంత్ రావు, రాజు యాదవ్, హరినాథ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఎండి ఇబ్రహీం, ఎల్లం నాయుడు, చంద్రమోహన్ సాగర్, ఎర్ర లక్ష్మయ్య, నర్సయ్య, లింగయ్య , తిరుపతి, నరేష్ కాలనీ వాసులు ,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరిలో...సన్నబియ్యం పంపిణీ పథకం ప్రారంభం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని శివపురికాలనీ రేషన్ షాప్ లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పలువురు లబ్ది దారులనుద్దేశించి మాట్లాడా రు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఈ దేశం లో ఏ ఒక్కరు ఆకలితో పడుకోవద్దని కరోనా సమయంలో సైతం 80 కోట్ల మందికి ఉచితం గా బియ్యం ఇచ్చారని తెలిపారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకానికి కేంద్రం 10 వేల కోట్ల రూపాయల సహకారం అందిస్తుంద ని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, రాజు, మురళి, నాని, చారీ, సంతోష్, సింహం తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా సన్నబియ్యం పంపిణీ హర్షణీయం : పోతుల ఉమామహేశ్వరీ వినోద్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: రేషన్ కార్డు ఉన్న అర్హులైన పేదలకు ఉచితంగా సన్నబి య్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమని,ఇది హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజ న్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఉమామహేశ్వరీ యాదవ్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతు ల వినోద్ యాదవ్ లు అన్నారు. మంగళవా రం మౌలాలిలో ప్రారంభమైన సన్నబియ్యం పంపిణీ పథకాన్ని వారు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సన్నబి య్యం పంపిణీ అనేది పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రసాదించిన వరమన్నారు. ఎన్ని కల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోని యాగాంధీ, యువనేత రాహుల్ గాంధీ ఇచ్చి న ఇచ్చిన హామీలను తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం వచ్చాకా సీఎం రేవంత్ రెడ్డి వరుసగా అమలు చేస్తున్నారని తెలిపారు. రేషన్ దుకాణంలో సన్నబియ్యం పంపిణీ అనేది ఇంత వరకూ ఏ రాష్ట్రంలోనూ అమ లు కావడం లేదని తెలిపారు. మొట్టమొ దటిగా సీఎం రేవంత్ రెడ్డి ఈ సాహసోపేత మైన నిర్ణయాన్ని తీసుకుని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నారని చెప్పారు. మంగళవారం రేషన్ దుకాణాలలో సన్నబి య్యం తీసుకున్న పేదలు హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారని, నాడు ఇందిరమ్మ సంక్షేమ పాలన చూశాని, మళ్ళీ నేడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజాపాలన చూస్తున్నామని, పేదల గురించి ఆలోచన చేయడం , 6 గ్యారెంటీల పథకాలు ప్రకటించి ముఖ్యంగా మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం పాటుగా సన్నబియ్యం పంపిణీ ఇలాంటి వినూత్న పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేయడం కాంగ్రెస్ కే సాధ్యమైం దని, తెలంగాణలో ఈ పథకాలు చాలా బాగున్నాయని పేదలు సంతోషం వ్యక్తం చేయడం విశేషమన్నారు. తెలంగాణ రాష్ట్రం లో కేసీఆర్ ప్రభుత్వం పదేండ్లు అధికారం లో ఉన్నా పేదలకు సన్న బియ్యం ఇవ్వలేక పోయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన 16 నెలలోనే పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం సన్న బియ్యం అందించేందుకు శ్రీకారం చుట్ట డం అభినందనీయమన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న అర్హులైన పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలను నమ్మి మోసపోద్దంటున్న నగర సైబర్ క్రైమ్ పోలీసులు

## టెలిగ్రామ్-వాట్సాప్-ఇన్స్టాగ్రామ్-ఫేస్‌బుక్-నకిలీ యాప్స్-వెబ్‌సైట్‌లో వచ్చే ప్రకటనలను నమ్మకండి.....

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తమ సంస్థలో డబ్బులు పెట్టుబడి పెడితే,10నుంచి 20శాతం మేరకు అధిక లాభాలను పొందవచ్చు....ఇంట్లో కూర్చొని అధికంగా డబ్బులు సంపాదించవచ్చు.... కేవలం మీరు తమ సంస్థలో డబ్బులు ఆన్‌లైన్‌లో ట్రాన్స్‌ఫర్ చేస్తేచాలు. ఇక మీ డబ్బులు కేవలం కొన్ని నెలల్లోనే అధికం అవుతాయి....అంటూ హైదరాబాద్ పోలీస్ కమీషరేట్ పరిధిలో గత కొన్ని ఏళ్లుగా అమాయకులు మోసగాళ్ళ ప్రకటనలకు ఆకర్షితులై ఇష్టంవచ్చిన రీతిలో డబ్బులను మోసగాళ్లు సూచించిన విధంగా డబ్బులు తమ బ్యాంకు ఖాతాలనుంచి వారికి నేరుగా బదిలీ చేసి, నిండా మోసపోతున్నారు. బదిలీ చేసిన నెల రోజుల్లోనే తాము నిండా మోసపోయామన్న వాస్తవలను తెలుసుకుని,నిండా షాక్‌కు గురిఅవుతున్నారు.ఈ మోసగాళ్లు ఏకంగా అమాయకులకు అధిక లాభాల పేరిట ఆశలు పెట్టి,అమాయకులను నిండా మోసగించి చేతులు ఏత్తేస్తున్నారు.
చివరికి మోస గాళ్ళ మాటలకు,నకిలీ వెస్‌సైట్,యాప్‌లను నమ్మి నిండా మోసపోయి,గత్యంతరంలేక నగర సైబర్ క్రైమ్ పోలీసులను,స్థానిక పోలీసులను, టాస్క్ ఫోర్స్ పోలీసులను ఆశ్రయిస్తున్నారు. సంబంధిత వివిధ విభాగాల పోలీసులు నగరవాసులకు సైబర్ మోసగాళ్ళ ప్రకటనలకు మోసపోద్దంటూ ఏన్నిమార్లు విజ్ఞప్తి చేసిన,అధిక డబ్బులకోసం ఇలాంటి నకిలీ యాప్స్,వెబ్‌సైట్,ఆన్‌లైన్‌లో డబ్బులు పంపి, ఆతర్వాత వారి చేతిలో మోసపోతున్నారు. సైబర్ మోసగాళ్ళ మోసాలకు నగర సైబర్ క్రైమ్,టాస్క్‌ఫోర్స్,న గర పోలీసులుసైతం రంగం లోకి దిగి,సైబర్ మోసగాళ్ళ భరతం పట్టి కొంతమేరకు వారినుంచి బాధితులకు తగిన న్యాయం చేస్తున్నారు. ఏది ఏమైన అధిక వడ్డీ డబ్బులకు ఆశపడి,కొంత మంది అమాయకులు,మోసగాళ్ళ వలలోపడి నిండా మోసపోతున్నారు. ఇలా మోసపోయిన అమాయ కుల్లో కేవలం కొంత మంది మాత్రమే ముందు కువచ్చి,న్యాయంకోసం పోలీసులను ఆశ్రయి స్తున్నారు. ఇదేవిధంగా ఈ మోసగాళ్ళ వలలో చిక్కి మోసపోయిన వారిలో మరి కొంత మంది పోలీసులకు ఫిర్యాదు చేయకుండా,తమలో తాము వ్యధ చెందుతున్నట్లు తెలుస్తోంది.

# మహిళల అభ్యున్నతికి డా. బి.ఆర్. అంబేద్కర్ అందించిన సేవలు ఎంతో మర్చిపోలేనివి-చైర్‌పర్సన్ డా. వి. వెన్నెల

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ మహిళల అభ్యున్నతికి ఎంతో సేవలు చేశారని,1951లోనే హిందూ కోడ్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెడితే,దాన్ని అప్పటి ప్రభుత్వం ఆ బిల్లును తిరస్కరిస్తే, ఏకంగా తన మంత్రి పదవికే అంబేద్కర్ రాజీనామా చేసిన గొప్ప మహనీయుడన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని మెహిదీపట్నం హుమాయున్‌నగర్ కమ్యూనిటీహాల్‌లోని అంబేద్కర్ ఆడిటోరియంలో మాతా రమాబాయి అంబేద్కర్ మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా డా. వెన్నెల మాట్లాడుతూ ప్రతి మహిళకు పురుషుడికి సమానంగా సమాన అవకాశాలు,ఆస్తిలో వాటా ఉండాలని ప్రత్యేకంగా చట్టంను తీసుకువచ్చిన ఘనతకూడ డా. అంబేద్కర్‌కే దక్కిందని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి మాతా రామబాయి అంబేద్ర్ మహిళా మండలి అధ్యక్షురాలు ఏర్మాల జమున అధ్యక్షత వహించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఏస్సీ,ఏస్టీ హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ అధ్యక్షులు జి. మురళీధర్‌రావు, ఎస్.కె.ఎస్.ఎస్.ఎస్. హుమాయున్‌నగర్ అధ్యక్షులు ఎస్. సత్యనారాయణ,మహిళా మండలి ప్రధాన కార్యదర్శి జి.




శ్రావణి,రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్మాల శివరాజ్,అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ సంఘం అధ్యక్షులు జి. వినోద్, యువజన సంఘం అధ్యక్షులు కె. వినోద్‌లుకూడ పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో పోచమ్మ బస్తీ,చింతల్‌బస్తీ,షేక్‌పేట్,ఫిలింనగర్ తదితర బస్తీలనుంచి పెద్ద సంఖ్యలో మహిళలు,రామబాయి అంబేద్కర్ మహిళా మండలి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్.సి.యూ భూవేలాన్ని వ్యతిరేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా టి-బిజెపి నాయకుల ఆందోళనలు

## మాధవరం కాంతారావు హౌస్ అరెస్ట్ చేసిన కూకట్‌పల్లి పోలీసులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న 400 ఎకరాలు భూమి వేలంపై రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు గారు ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములను వేలం వేయాలన్న ప్రభుత్వ ఆలోచనకు వ్యతిరేకంగా విద్యార్థులు గత కొద్ది రోజులుగా నిరసనలు ర్యాలీలు చేస్తున్నా.. వారిని అక్రమంగా అరెస్టు చేసి విద్యార్థులను నిర్బంధించడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఉచిత హామీలను నెరవేర్చడానికి ఇలా హెచ్ సి యు భూములను అమ్మేందుకు దిగజారిన రేవంత్ రెడ్డి పనితీరును సర్కారును తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని నమ్మే స్థితిలో తెలంగాణ ప్రజలు లేరని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులపై చేసిన అహంకారపూరితంగా వ్యాఖ్యలను వెనుకకు తీసుకొని, భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హెచ్ సి యు భూముల అమ్మకాన్ని ఆపాలని ఈ సందర్భంగా కాంతారావు డిమాండ్ చేశారు. ముందస్తుగా కూకట్ పల్లి పోలీసులు కాంతారావును హౌస్ అరెస్టు చేశారు.

# రంజాన్ వేడుకల్లో నాయకులు



ఎర్రగడ్డ, మేజర్ న్యూస్.. రంజాన్ పర్వదినమును పురస్కరించుకొని ఎర్రగడ్డ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి, సికింద్రాబాద్ డీసీసీ మైనార్టీ విభాగం చైర్మెన్ మోసిన్ ఖురేషి ఆద్వర్యంలో జరిగిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ విభాగం ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈద్ ముభారక్ తెలిపారు. ఈ మేరకు మోసిన్ ఆహుతులను శాలువా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రహ్మత్‌నగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి బండపల్లి భవాని శంకర్, నేతలు ఎర్రకృష్ణ కుమార్, కిరణ్ యాదవ్, రాంచందర్, గ్యార నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఎర్రగడ్డ, మేజర్ న్యూస్.. రంజాన్ సందర్భంగా కాంగ్రేస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో డివిజన్ ప్రజలు బోరబండ కార్పొరేటర్, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్‌ను శాలువాతో సత్కరించి ఈద్ ముభారక్ తెలిపారు. అనంతరం బాబా మాట్లాడుతూ బోరబండ అంటే కులమతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు అన్ని పండుగలను కలిసిమెలిసి వేడుకలు జరుపుకుంటారు ఇందులో భాగంగా నేడు తమ డివిజన్‌లో నెలకొన్న పండుగ వాతావర్ణమే దీనికి నిదర్శనం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీల అధ్యక్ష్యులు, పెద్ద సంఖ్యలో మహిళలు, కాంగ్రేస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సేవా దృక్పథం కలిగి ఉండాలి

## ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస శర్మ 21 విద్యార్థులకు స్కూల్ యూనీఫాం అందించిన పీడీ అబ్దుల్లా

కందుకూరు, మేజర్‌న్యూస్ సమాజంలో ప్రతి ఒక్కరిలో సేవా దృక్పథం కలిగి ఉండాలని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ శర్మ అన్నారు. మండలంలోని నేదునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ అబ్దుల్లా నిరుపేద విద్యార్థులకు 21 జతల స్కూల్ యూనీఫాం దుస్తులను ఉపాధ్యాయురాలు గ్లోరీ చేతుల మీదుగా అందించారు. ఈసందర్భంగా అబ్దుల్లాను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో శాంత కుమారి, శ్రీవాణి, కరుణాకర్,కౌసల్య, జూనియర్ అసిస్టెంట్ సర్వర్, శ్రీశైలం, విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE II AJCJ CUM VI ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, MEDCHAL-MALKAJGIRI DISTRICT COURTS AT: L.B.NAGAR
OS. 150 Of 2025
Between:-
L.Sunanda and others ...Plaintiffs
And
1. The Tahsildar, MedipallyTahsildar Office,Medipally Mandal Medchal Malkajgiri District-500098
2. All Concerned. ..Defendants
Whereas the above named Plaintiffs have filed the above suit seekingthe declaration as legal heirs of Late V. Balabrahma Chary who died on 25.03.2022. Therefore, all concerned are hereby requested to appear before the Hon'ble court at 10.30 A.M. on 15-04-2025 either in person or through Counsel duly instructed if you have any objection. Otherwise the matter will be heard and decided exparte in your absence.
All that the House No. 5-3/1/260, on plot No.123/part, in survey numbers 35,36 and 51, admeasuring of 107.7 sq.yards or 90.03 sq.mts, having ground plinth area 531.37sft situated at Boduppal village and Grampan chay-ath, Ghatkesar Mandal, Medche l-Malkajgiri District, Telangana and bounded as follows: EAST:Plot No. 123/Part WEST: 25 Feet Road NORTH: 5 Feet Road SOUTH:Plot No.123/Part
(By order of the Court)
(SANDEEP PILLI) ADVOCATE
#119/A Westpart, Road No.16,
Snehapuri Colony, Nagole
Hyderabad,Telangana-104.
Ph: 9032853643.

సూర్య
www.suryaa.com
బుధవారం
2 ఏప్రిల్ 2025

## వేసవి కాలంలో ప్రజల దాహాన్ని తీర్చడం గొప్ప విషయం : పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ




కూకట్ పల్లి మేజర్ న్యూస్, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని సుమిత్ర నగర్ లో చైతన్య నగర్ వినాయక యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రంను పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు. అనంతరం చల్లని మజ్జిగను కాలనీ వాసులకు, బాటసారులకు అందచేశారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేసుకోవడం అభినదించదగ్గ విషయం అని అన్నారు. నగరంలో రోజు రోజుకూ ఎండలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ప్రజలు ఎండలకు నీళ్లకు ఇబ్బంది పడకుండా ఉండటానికి ఈ చలివేంద్రం దాహార్తిని తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. చలివే ంద్రాలు ప్రజల దాహాన్ని తీర్చడానికి ఎంతో దోహద పడుతాయని అన్నా రు. బాటసారులు ,వాహనదారుల దాహాన్ని తీరుస్తాయి అని అన్నారు. చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం మంచికార్యక్రమం అని వేసవికాలంలో ప్రజల దాహాన్ని తీర్చడం గొప్ప విషయం అని అన్నారు. ఈసందర్భంగా చలి వేంద్రం ఏర్పాటు చేసిన నిర్వాహకులను చైతన్య నగర్ వినాయక యూత్ అసోసియేషన్ వారిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చలివేంద్రలు ఏర్పాటు చేయాలని గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, గణేష్ ముదిరాజ్, నాయి నేనీ చంద్రకాంత్ రావు, రాజు యాదవ్, హరినాథ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , ఇబ్రహీం, చంద్రమోహన్ సాగర్, ఎర్ర లక్ష్మయ్య, నర్సయ్య, లింగయ్య , నరేష్ , నర్సయ్య, బాలరాజు, నర్సింహ చారి, వేణు, కృష్ణం రాజు, యాదగిరి,నాగచారీ, శ్రీను, శ్యామ్ ప్రసాద్, విజయ్ కుమార్, కృష్ణ రావు, సంతోష్, వెంకటేష్, అనిల్ కుమార్, మల్లేష్, నవీన్ చారి, అనిల్ కుమార్, బాలకృష్ణ, లక్ష్మణ్, సాయి ,సాయి కుమార్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌సియూ భూములను అమ్ముకునే ఆలోచన ముఖ్యమంత్రి వదులుకోవాలి

### మాల మహానాడు జాతీయ అధ్యక్షులు. డా. పబ్బతి



హైదరాబాద్/ మేజర్ న్యూస్: హైదరాబాద్ సెంట్రల్ యూనివ ర్సిటీకి చెందిన రెండువందల పై చిలుకు ఎకరాలను తెలంగాణ. ముఖ్యమంత్రి తెగన మ్మోద్దని నిన దిస్తున్న అక్కడి విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తే యాలని, డాక్టర్. పబ్బతి శ్రీకృష్ణ. మాల మహా నాడు జాతీయ అధ్యక్షులు డిమాండ్ చేశారు. మంగళవారం అబిడ్స్ లొ ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో, ఆయన మాట్లా డుతూ,రాబోవు తరం విద్యార్థుల రక్షణకోసం, తమ విద్యాయాల యాన్ని, భూములను రక్షించు కునే క్రమంలో అక్కడి విద్యార్థులు, ప్రభుత్వ సిబ్బంది నిరసన వ్యక్తం చేస్తే, తెలంగాణ ప్రభుత్వం బలవంతంగా కుట్ర, స్వలాభం కోసం లాకుంటున్న 200ఎకరాల యూనివర్సిటీ భూమి ని కాపాడుకుందాం అనే లక్ష్యం తో విద్యార్థులు ప్రజాస్వామ్య బద్ధంగా పోరాటం చేస్తుంటే వారి పై ప్రభుత్వం తప్పుడు, అక్రమ కేసులు పెట్టి వేదించడం అమా నుషం అని, ప్రభుత్వం దుర్మా ర్గ చర్యలను లను తగ్గించు కోవాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమన్ని భుజాలపైన మోసిన ఉస్మానియా యూనివర్సిటీ లో ధర్నా లు, స్లోగన్ ఇవ్వొద్దు అని ఆంక్షలు విధించడం వెనుక రేవంత్ ఉన్నారని ఆరోపించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు బలవంతంగా ఆక్రమించుకుని తన బంధువులు, కుటుంబ సభ్యుల యొక్క బినామీ వ్యక్తులకు అప్పగించే ఉద్దేశం ముఖ్యమంత్రి చేస్తున్నా రని, ఉన్నత విద్యను తెలంగాణా పేదలకు దూరం చేయడమే రేవంత్, బీజేపీ నాయకుల లక్ష్యంగా కనబడుతొందని, అక్కడ నిరసనలో పాల్గొన్న ఎందుకు. బి. వి.పి విద్యార్థులను పోలీసులు ఏ కారణం చేత అరెస్ట్ చేయలేదో, తెలంగాణ ప్రభుత్వం తెలంగాణా ప్రజలకు రేవంత్ ఆయన మంత్రులు వెల్లడించాలని డిమాండ్ చేశారు. విద్య వ్యవస్థల భూములు అమ్మడం లోరేవంత్, బీజేపీ కలిసే ఉన్నారని ఆరోపించారు. ఎప్పటికి రేవంత్ కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచినా ఆయన జన్యువులు బీజేపీ పార్టీ వి అందుకే ఢిల్లీ మోడీ నుండి ఏ ఆదేశాలు వస్తే అవే తెలంగాణా లో అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ విద్య వ్యవస్థ లను వాటి భూములను కాపాడుకుందాం అని తెలంగాణా ప్రజలకు మాలమహానాడు విజ్ఞప్తి చేస్తుందన్నారు.

# హెచ్.సి.యు ఘటనపై హైడ్రా స్పందించాలి

### అఖిలపక్ష పార్టీలతో, విద్యార్థి సంఘాలతో రాష్ట్ర ప్రభుత్వం సమావేశం నిర్వహించాలి

### ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గత కొద్ది రోజులుగా సెంట్రల్ యునివర్సిటీ గచ్చిబౌలి లో 400 ఎకరాలు కబ్జా కు గురి అవుతుంటే రాష్ట్రం లో చెరువులు కాపాడుతానని ప్రతిజ్ఞ బూనిన హైడ్రా రంగనాద్ ఏం చేస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుదాకర్ ప్రశ్నించారు. కోట్లాది రూపాయల విలువైన ఈ 400 ఎకరాలలో అడవితోపాటు 3 చెరువులు పీకాక్ లేక్, బఫెల్లో లేకే, క్రేన్ లేక్ లు వున్నాయని, అంటే ఈ నలుగు వందల ఎకరాలు బఫర్ జోన్ లోకి వస్తాయని, అంగుళం స్థలం కూడా బఫర్ జోన్ లో వుంటే వదలం అని చెప్పే రంగనాద్ ఏం చేస్తున్నారని ఆయన ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేసారు. అనేక రకాల జంతువులకు, పక్షులకు నిలయమైన ఈ భూములపై ప్రభుత్వం బెషజాలకు పోకుండా తక్షణం, హెచ్.సి.యు విద్యార్థి సంఘాల నాయకులతోపాటు అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి ఈ విషయమై చర్చించి ఒక నిర్ణయానికి రావాలని సూచించారు. కాంక్రీట్ నగరం గా మారిపోతున్న హైదరాబాద్ మహా నగరం లో ఆక్సిజన్ అందిస్తున్న పెద్ద పార్కు ను నష్ట పరచకుండా, ఇవుడు ప్రభుత్వం ప్రతిష్టాకరం గా ప్రకటించిన వేల ఎకరాలలో నిర్మించ దలచిన ఫ్యూచర్ సిటీలో ఈ ఐటి హబ్ ని నిర్మించాలని కోరారు. ప్రభుత్వం కాదని హెచ్.సియు భూములను ఆక్రమిస్తామని, నిర్మాణం చేస్తామని మొండి పట్టు పడితే రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించాల్సి వుంటుంది అని డాక్టర్ దిడ్డి సుదాకర్ హెచ్చరించారు.

## ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డాక్టర్ లోల్లా సిద్ధార్థకు పీహెచ్‌డి



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : ఫార్మా స్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి లోల్లా సిద్ధార్థను పీహెచ్డీ వరించింది. ఎల్సీ–ఎంఎస్/ఎంఎస్ ద్వారా బయోలాజికల్ మ్యాట్రిక్స్ లో ఎంచుకున్న ఔషధాల అభివృద్ధి, ధ్రువీకరణ: ఫార్మకోకైనెటిక్ అధ్యయనాలకు వినియోగంపై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ సిద్ధార్థ అధ్యయనం మానవ ప్లాస్మాలో కాప్మాటినిబ్, ఫోస్టెంసావిర్, రెలుగోలిక్స్ యొక్క ఖచ్చితమైన పరిమాణీకరణ కోసం అత్యంత సున్నితమైన ఎల్సీ–ఎంఎస్/ఎంఎస్ పద్ధతుల అభివృద్ధి, ధ్రువీకరణకు దారితీసింది. ఈ అత్యాధునిక విశ్లేషణాత్మక పద్ధతులు ఫార్మకోకైనెటిక్ అధ్యయనాలు, ఔషధ అభివృద్ధి, క్లినికల్ పరిశోధన, చికిత్సా ఔషధ పర్యవేక్షణలో కీలకమైనవి, బయోఫార్మాస్యూటికల్ విశ్లేషణలో మెరుగైన ఖచ్చితత్వం, విశ్వసనీయతను నిర్ధారిస్తాయి. ఆయన చేసిన కృషి ఆధునిక ఔషధ పరిశోధనలో ఎల్సీ–ఎంఎస్/ఎంఎస్ యొక్క పరివర్తనాత్మక పాత్రను నొక్కి చెప్పడమే గాక, సురక్షితమైన, మరింత ప్రభావవంతమైన చికిత్సా పరిష్కారాలకు మార్గం సుగమం చేస్తుంది. డాక్టర్ సిద్ధార్థ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్ దాస్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీని అరెస్టు చేసిన గుడిమల్కాపూర్ పోలీసులు




అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఏకరాల భూముల వేలం పాటను అడ్డుకోడానికి వెళ్ళుతున్న బి.జె.పి. గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీతోపాటు మూర్తి,రాజేష్‌లను మంగళవారం గుడిమల్కాపూర్ ఇన్‌స్పెక్టర్ బైరి రాజు ఆధ్వర్యంలో పోలీసు బృందం జనహిత పార్టీ కార్యాలయంకువెళ్ళి వారిని అదుపులోకి తీసుకుని,అనంతరం వారిని అరెస్టుచేసి,గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## అపూర్వ గ్రంథాల ఆవిష్కరణ ,పరిచయ సభ

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః నోరి నరసింహ శాస్త్రి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీవిశ్వావసు నామ ఉగాది సందర్భాన్ని పురస్కరించుకుని అపూర్వ గ్రంథాల ఆవిష్కరణ మహోత్సవం త్యాగరాయగానసభలో జరిగింది.జగద్గురు గంభీరానంద భారతి మహాస్వామి(శ్రీశృంగేరి శ్రీవిరూపాక్ష శ్రీపీఠాధీశులు, గుంటూరు),హంస శివానందం భారతి స్వామి(శ్రీదేవీపట్నం, నర్సీపట్నం),డా.పెన్నా మధుసూదన్ (సంస్కృత అకాడమీ డైరెక్టర్),నోరి సుబ్రహ్మణ్యశాస్త్రి(నోరినరసింహశాస్త్రి చారిటబుల్ ట్రస్టు , అధ్యక్షులు), మహావిద్య–మున్నంది శ్రీవెంకటరాయశర్మ, శ్రీగుణనికా దీధితి–డా.వారణాసి వేంకటేశ్వర్లు,సౌభాగ్య భాస్కర కశ్మలమ్–డా.నోరి శివసేనాని,నోరి నరసింహశాస్త్రి కవి సమ్రాట్టిరుద ప్రదానఘట్టం డా.అక్కిరాజు సుందర రామకృష్ణ ..పరిచయం చేసారు. పీఎం గాంధీ సభానిర్వహణ సమన్వయం చేసారు.

## బాటసారుల దాహార్తి తీర్చే చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం : కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని సుమిత్రానగర్ జాతీయ రహదారి పైన చైతన్య నగర్ వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను సందర్శించి అక్కడికి వచ్చిన బాటసారులకు మజ్జిగ త్రాగు నీరును కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చైతన్య నగర్ వినాయక యూత్ అసోసియేషన్ మజ్జిగ తాగునీరు కార్యక్రమం ప్రతి వేసవి కాలంలో ఏడవ సారి పెట్టడం జరిగిందన్నారు. జాతీయ రహదారి పైన పోయే బాటసారులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న చైతన్య నగర్ వినాయక యూత్ అసోసియేషన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కర్ రావు, చైతన్య నగర్, కమిటీ మెంబర్స్ సుమిత్ర నగర్ వాసులు పాల్గొన్నారు



మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్ ముస్లిం సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మైనారిటీ నేత ఎంఏ ఖుద్దూస్ ఆధ్వర్యంలో స్థానిక ముస్లింలు ఆకుల రాజేందర్ ను శాలువాతో సన్మానించారు.

**–(మల్కాజిగిరి, మేజర్ న్యూస్):**

# సన్నబియ్యం పంపిణీని ప్రారంభించిన జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించిందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అన్నారు. ఈ పథకం ద్వారా తెలంగాణలో 89.95 లక్షల రేషన్ కార్డుదారులకు,2.81 కోట్ల మంది లబ్ధిదారులకు లబ్ది చేకూరుతుందనా రు. ఇచ్చిన మాట నెరవేర్చేందుకు నిరంతరం శ్రామిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని నల్లగండ్ల గ్రామంలోని రేషన్ దుకాణంలో పేదలకు పంపిణీ చేసి జగదీశ్వర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేసే పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉగాది సందర్భంగా హుజూర్ నగర్ వేదికగా ప్రారంభించారని అన్నారు. రాష్ట్రంలోని పేదలందరికీ ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని, రాష్ట్రంలో దాదావు 84 శాతం మంది పేదలకు ప్రజాప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం అందించబోతోందని అన్నారు. ఏప్రిల్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అర్హులందరికీ సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని, ఇప్పటివరకు పంపిణీ చేస్తున్న దొడ్డుబియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ చేయడం కోసం రూ.2,800 కోట్లను కేటాయించిందని తెలిపారు.రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఏడాదికి 24 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరమని, ఏడాదిలో రెండు సీజన్లలో సేకరించే సన్నధాన్యాన్ని బియ్యంగా మార్చి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేసేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కిరణ్, కుమార్, ముకుంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన ఆహారం అందించడమే లక్ష్యం : బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : పేదలకు మెరుగైన ఆహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించిందని, ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తోందని జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి, నాయకులు రేవంత్ రెడ్డి దేశంలోనే మొట్టమొదటిసారిగా పేద ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మొదలుపెట్టినం దున మంగళవారం పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకాలు నిర్వహించారు. టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ల ఆదేశాల మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా అన్నీ రేషన్ దుకాణాల వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి, పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు సదానందం, జిల్లా ఫిషెర్మెన్ కాంగ్రెస్ అధ్యక్షులు పోచి మహేశ్ ముదిరాజ్, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యఖులు బైరి ప్రశాంత్ గౌడ్, దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు నవీన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు బొంగునూరి కిశోర్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీ సెల్ జాయింట్ కన్వీనర్ సమీర్ ఖాన్,



ఓబిసి సెల్ రాష్ట్ర జాయింట్ కో ఆర్డినేటర్ భారత్ గౌడ్, 131 డివిజన్ అధ్యక్షులు ఇరుగు రాధాకృష్ణ, మాజీ సర్పంచ్లు మిద్దెల యాదిరెడ్డి, రాము గౌడ్, జిమ్మీ దేవేందర్, కావలి గణేశ్, యాదయ్య, మల్లేశ్, నరసింహ, జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి బత్తుల చిరంజీవి, ఏ బ్లాక్ ఎస్సీ సెల్ కన్వీనర్ సల్మోన్ రాజు, దుండిగల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బెంబడి మహేందర్ రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతకింది సురేశ్, ఓబిసి సెల్ అధ్యక్షులు కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, జక్కుల మల్లేశ్, శివ కుమార్ గౌడ్, భాస్కర్ గౌడ్, ఏ.గోపాల్ రెడ్డి, ఏ.మోహన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి,కావాలి గోపాల్, పి నాగేశ్వర్ రావు, డప్పు నరేందర్, చందర్ నాయక్, ఉపేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, అంజి ముదిరాజ్, వెంకట్ రెడ్డి, నరేందర్ గౌడ్, నాగరాజు యాదవ్, శ్రీను గౌడ్, నవీన్ ముదిరాజ్, సాయి యాదవ్, దొడ్ల శ్రీను, ఖదీర్, వరుణ్ రాజ్, భాస్కర్, యోగి గడ్డం రాజేందర్రెడ్డి, పెంటయ్య ముదిరాజ్, ఈశ్వర్, నాగరాజు, సంగమ, ఎండీ జకీర్, శ్రీనివాస్, రాజు, ఆకుల ప్రవీణ్, పరశురాం గౌడ్, సాధు యాదవ్, ధర్మారెడ్డి, మల్లారెడ్డి, పద్మరావు, సిరిగల్ల బాబు, ప్రకాష్ రావు, రాము, పద్మరావు, నర్సారెడ్డి బాల్ రెడ్డి, సంగోళ్ల మహేందర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# పజా పాలన అంటే ప్రభుత్వ భూములను అమ్మడమా

### హెచ్‌సియు విద్యార్థులకు శేరిలింగంపల్లి బీజేపీ శ్రేణులు మద్దతు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూములను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు చేపట్టిన ఆందోళనకు బీజేపీ మద్దతు తెలిపింది. బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీలో చదువుకునే విద్యార్థులకు, వన్యప్రాణులకు హాని కల్పించే ప్రభుత్వ చర్యలను బిజెపి నిలదీస్తుందని అన్నారు. ప్రజా పాలన అంటే ప్రభుత్వ భూములను అమ్మడమా అని ప్రశ్నించారు. హామీలు కొండంత అమలు చేయడంలో గోరంత అని ఎద్దేవా చేశారు. యూనివర్సిటిలో పనులు వెంటనే ఆపాలని లేని పక్షంలో ఉద్యమం తీవ్రతరం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. 1974 లో 2300 ఎకరాల భూమిని అప్పటి ప్రభుత్వం యూనివర్సిటీ ఏర్పాటుకు ఇవ్వడం జరిగిందని, తరవాతి ప్రభుత్వాలు కొంత భూములను ఐ.ఎస్.బి, ట్రిపుల్ ఐటీ, స్టేడియం, బస్ డిపో, జీహెచ్ఎంసీ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం ఇలా కొన్నిటికి కేటాయించడం జరిగిందని, ఆ తర్వాత 2000 లో ఒక స్పోర్ట్స్ సంస్థకు 400 ఎకరాలు కేటాయించగా వాటిని వారు వినియోగించుకోని పక్షంలో తిరిగి ప్రభుత్వం అధీనం చేసుకుందన్నారు. ఎన్నో సార్లు యూనివర్సిటీ వారు రిజిస్టర్ చేసుకోవాలని చూసినా ప్రభుత్వం నుండి సరైన స్పందన లేక ఆగిపోయిందని, ఇప్పుడు ఇందిరమ్మ ప్రభుత్వం అని చెప్పుకునే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అప్పట్లో ఇందిరా గాంధీ కేటాయించిన భూములను యూనివర్సిటీ కి కనీస సమాచారం లేకుండా వేలం వేసేందుకు సిద్ధమయ్యారని అన్నారు. యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపకపోతే విద్యార్థులతో కలిసి ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాయకులు బుచ్చిరెడ్డి, వజ్రప్రసాద్, మారం వెంకట్, డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జితేందర్ , సీనియర్ నాయకులు సురేష్, మల్లేష్, మహేష్, అభిషేక్, సాయి మురళి పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



చార్మినార్, మేజర్ న్యూస్: ఈద్ ఉల్ ఫిత్ర్, రంజాన్ పండుగ శుభ సందర్భంగా చార్మినార్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముజీబ్ ఉల్లాహ్ షరీఫ్ నివాసంలో రంజాన్ పండుగ సంబరాలు ఘనంగా జరిపారు, ఈ సంబరాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, పి. గన్నవరం నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సత్యనారాయణ, బహదూర్పురా, యాకాత్పురా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలు వులిపాటి రాజేశ్ కుమార్, రవి రాజ్, ఆర్యా వైశ్య సంఘం అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగాది ఐన మరసటి రోజే రంజాన్ పండుగ రావడంతో హిందూ, ముస్లిం సహోదర సహోదరులు చాల సంతోషంగా కలిసి మెలిసి జరుపుకున్నారు అని, ఈ పండుగలు హిందూ ముస్లింలు కలిసి తామంతా ఒక్కటే అని అన్ని కలిసి మెలిసి చేసుకుంటాం అని ఏ మతతత్వ రాజకీయ పార్టీలు ఎంత విద్వేషాలు రెచ్చగొట్టిన, ఏమి చేసుకున్న తామంతా అన్న తమ్ముల ల కలిసి కట్టుగా ఉంటామని వారు పేర్కొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ ఒక వరం

### - జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్: జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయడం అభినం దనీయమని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి అన్నారు. మన్సూరాబాద్ చౌరస్తా, మధురానగర్ కాలనీ రేషన్ షాపులలోని తెల్ల రేషన్ కార్డుదారులకు ఆయన సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కరోనా సమయం నాటి నుండి దేశ ప్రధాని నరేంద్ర మోడీ తెల్ల రేషన్ కార్డు గల కుటుంబాలకు ఉచితంగా రేషన్ బియ్యం పంపిణీ చేయడం ప్రజలకు ఒక వరం లాంటిదని అన్నారు. తెల్ల రేషన్ కార్డు కుటుంబాలకు సంబంధించి ఒక్కో వ్యక్తికీ 6 కిలోల బియ్యం పంపిణీ చేయ డం జరుగుతుందని, డీలర్లు సన్న బియ్యం పంపిణీ విషయంలో ఏమైనా అక్రమా లు చేసిన, ప్రజలను ఇబ్బందులు పెట్టిన మా దృష్టికి తీసుకురావాలని వెంటనే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీజేపీ అధ్య క్షుడు మునగాల హరీష్ రెడ్డి, రంగారెడ్డి, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మకోన్స్ డే కేర్ స్కూల్ ప్రారంభం






హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ కోలన్ శివారెడ్డి నగర్ కాలనీ లోని నూతనంగా ఏర్పాటు చేసిన మకోన్స్ డే కేర్ స్కూల్ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి, స్థానిక కాలనీ సంక్షేమ సభ్యులు, వివిధ ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, కుంట్లూర్ గ్రామ వార్డ్ కౌన్సిలర్లు, బిజెపి డివిజన్ అధ్యక్షులు మునగాల హరీష్ రెడ్డి, కొండల్ రెడ్డి, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు పాల్గొన్నారు.



# నిరుపేదల విద్యాభివృద్ధికి దాతలు సహకరించాలి

## ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్



కొంపల్లి మేజర్ న్యూస్ : నిరుపేదల విద్యాభివృాఎద్ధికి దాతల సహకారం ఎంతో గొప్పదని, నిరుపేదల విద్యాభివృాఎద్ధికి దాతలు సహకరించాలని హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ కోరారు. మంగళవారం నిరుపేద విద్యార్థులకు దాతల సహకారంతో హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. వైద్య విద్యార్థిని రాత్లవాత్ సునీతకి దాత జి. శ్రీనివాస్ డి ఈ విద్యుత్ శాఖ వారి సహకారంతో రూ. 2,0000, బీటెక్ విద్యార్థిని కొత్తపల్లి ప్రత్యూషకి దాతలు కె. సురేష్ సూపరిండెంట్ ఇంజనీర్, పి. ఇంద్రాణి ఏడిఈ విద్యుత్ శాఖ వారు సహకారంతో రూ. 12,000 ఇద్దరు విద్యార్థినిలకు మొత్తం రూ. 32,000 ఆర్థిక సాయాన్ని అందించారు. రాత్లవాత్ సునీతకి కరీంనగర్ చల్మెడ ఆనందరావు వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నది కుటుంబ నేపథ్యం సైదాబాద్ సింగరేణి కాలనీలో నివాసం ఉంటూ తండ్రి ఆటో నడువుతున్నాడు తల్లి మతిస్థిమితతో ఆర్థికంగా ఇబ్బంది ఎదుర్కొంటున్న వైద్య విద్యార్థినీ కుటుంబానికి ఆసరాగా నిలబడ్డారు. మరో విద్యార్థిని సాయి బాబు నగర్ లో నివాసం రమేష్ లారీ డ్రైవర్ కుమార్తె ప్రత్యూష బీటెక్ మొదటి సంవత్సరం డి ఆర్ కె ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో మొదటి సంవత్సరం చదువుతున్నది. తండ్రి క్యాన్సర్ ఫోర్త్ స్టేజితో ఆర్థిక ఇబ్బంది ఎదుర్కొంటున్న కుటుంబానికి ఆసరాగా నిలబడ్డారు. ఇరు కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన దాతలకు విద్యార్థుల కుటుంబ సభ్యులు ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్ట్ మూడే లక్ష్మి దేవి, కుల్లాయి నాయక్, రత్నావత్ చందు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యంతో ప్రతి పేదవాడి గడపలో ఆనందం

### • సన్నబియ్యం రేషన్ తో దళారులకు చెక్ • ఈ ప్రభుత్వం పేదల పక్షపాతి- కార్పొరేటర్ ధర్పల్లి

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సన్న బియ్యం లబ్ధిదారులు తీసుకొని తమ కళ్ళల్లో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.సన్న బియ్యం తీసుకొని వాటితో భోజనం తయారు చేసి వడ్డెర బస్తికి చెందిన రాజు,సరిత దంపతులు స్థానిక కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి ఆహ్వానించి వడ్డించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకువచ్చిన సన్న బియ్యం పథకం ప్రతి పేదవాడి మూడు పూటల కడుపు నిండుతుందని భరోసా కల్పించిన ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలిపారు. ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏదో రకంగా సంక్షేమ ఫలాలను అందిస్తుందని , ఈ ప్రభుత్వం పేదల పక్షపాతి అనడంలో ఎటువంటి సందేహం లేదని కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో అటు దళారుల ఆట కట్టించడంతోపాటు ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూడగలుగుతున్నామన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం,ప్రజా పాలన ప్రభుత్వమని పేదవారిని ఆదుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆ విధంగా తమ ప్రభుత్వం ముందుకు వెళుతుందని రాజశేఖర్ రెడ్డి



తెలిపారు. దేశం గర్వించదగ్గ పథకాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# సినీ నిర్మాత పంజాల జైహింద్ గౌడ్‌పై కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



కూకట్పల్లి మేజర్ న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సినీ నిర్మాత పంజాల జైహింద్ గౌడ్ పై కూకట్పల్లి పోలీస్ స్టేషన్లో మంగళవారం ఉదయం 11 గంటలకు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వీరమల్ల కేశవరావు ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి సాక్షాత్తు బిసి ముద్దుబిడ్డ ఆయన ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత గత 11 సంవత్సరాల్లో బీసీ కమిషన్ ఏర్పాటు చేస్తూ చట్టబద్ధత కల్పించడంతోపాటు కేంద్ర మంత్రులలో ఎక్కువమంది బీసీలకు స్థానం కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా మన రాష్ట్రం నుండి బీసీ మోర్చా జాతీయ అధ్యక్షులుగా డాక్టర్ లక్ష్మణ్ ని నియమించడం, బీసీ కమిషన్ మెంబర్ గా గతంలో ఆచారికి స్థానం కల్పించడం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయన్నారు. బీసీల సంక్షేమానికి పాటుపడుతున్న నరేంద్ర మోడీ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన జై హింద్ గౌడ్ ను వెంటనే అరెస్టు చేయాలని, వివిధ ఛానలల్లో మోడీ గురించి తప్పుడు ప్రచారం చేస్తున్న వారిని సైబర్ క్రైమ్ ద్వారా చట్టపైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి అసెంబ్లీలోని రాష్ట్ర నాయకులు రవీందర్ రావు, నరేందర్ రెడ్డి, రామరాజు, మణిభూషణ్, నర్సింగ్ యాదవ్, శ్రీహరి యాదవ్, డి.నర్సింగరావు, కమలాకర్ రెడ్డి, నరసింహ చారి, గోపాల్ రావు, శంకర్, టప్పు రఘు, సాయి, వంశి రెడ్డి, వెంకటస్వామి రెడ్డి, రెపన్ రాజు, జ్యోతి మమత భాస్కర్ రెడ్డి, జయశ్రీ జిల్లా, వేణు రమేష్, మల్లికార్జున్ రెడ్డి, కర్ణాకర్, రామకృాఎష్ణ తదితర డివిజన్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు ఆగం చేయవద్దు

## అశ్వంత్ కుమార్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : హెచ్ సీ యూ భూముల వేలాన్ని వెంటనే నిలిపి వేయాలని, ప్రభుత్వం ఆదాయం కోసం విధ్యార్థుల భవిష్యత్తు ఆగం చేయొద్దని బి.ఆర్.ఎస్.వి సీనియర్ నేత వి. అశ్వంత్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్.సి.యూ ప్రతిష్టను దెబ్బ తీసేలా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై మంగళవారం ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వర్సిటీ భూములను అమ్మాలి అనుకోవడం దుర్మార్గం అని, ప్రభుత్వ నిర్ణయంతో హెచ్ సీ యూ యూనివర్సిటీ ప్రాంతంలో జీవ వైవిధ్యాన్ని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. 400 ఎకరాల భూములను వేలం వేయాలని ప్రక్రియను వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై దాడి చేయడం క్రూరత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. అడ్డగోలుగా హామీలు ఇచ్చి అవి నెరవేర్చలేక భూములను అమ్మి సొమ్ము చేసుకుందామని చూస్తుందని అన్నారు. 400 ఎకరాలను వేలం వేయాలనుకునే నిర్ణయాన్ని వెంటనే నిలిపివేయాలని, లేదంటే పోరాటాన్ని ఉధృాఎతం చేస్తామని వి. అశ్వంత్ కుమార్ హెచ్చరించారు.

# అరెస్టులతో పోరాటాలను ఆపలేరు

## బీజేపీ రాష్ట్ర ఓ.బి.సి నాయకులు శ్రీనివాస్ గౌడ్




కూకట్పల్లి మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని చెప్తూ... ప్రజా హక్కులను కలరస్తుందని, అరెస్టులతో పోరాటాలను ఆపలేరని బీజేపీ రాష్ట్ర ఓ.బి.సి నాయకులు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఎచ్.సి.యు భూముల వేలంపాటుకు వ్యతిరేకంగా విద్యార్థులకు మద్దతుగా పిలువునిచ్చిన బీజేపీ నాయకులను ముందస్తు అరెస్ట్ లో భాగంగా మంగళవారం పలువురు బీజేపీ నాయకులను కూకట్పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో బీజేపీ రాష్ట్ర ఓ.బి.సి నాయకులు శ్రీనివాస్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు నర్సింగ్, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు, డివిజన్ నాయకులు శంకర్ రెడ్డి, విశాల్ సాగర్, బాల కుమార్, మంజునాథ్, సంతోష్ గుప్తా తదితరులు ఉన్నారు.

# పేదలకు వరం సన్న బియ్యం : పిట్టల నాగరాజు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్నబియ్యం పంపిణీ పేదలకు ఓ వరమని వినాయక్ నగర్ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పిట్టల నాగరాజు అన్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాలు మేరకు మంగళవారం మల్కాజిగిరి సర్కిల్ పరిధి లోని వివిధ డివిజన్ లలో రేషన్ దుకా ణాల వద్ద లాంఛనంగా ప్రారంభమైన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పిట్టల నాగరాజు మాట్లాడు తూ... దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు నాణ్యమైన ఆహారం అందించాలనే లక్ష్యంతో తెల్లరేషన్ కార్డ్ ఉన్న పేదలకు ఒక్కొక్కరికి ఉచితంగా 6 కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇచ్చే పథకం చరిత్రలో నిలిచిపోయే అంశమని ఈ సందర్భంగా ఈ వినూత్న పథ కాన్ని ప్రవేశ పెట్టి, విజయవంతంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రు లకు కాంగ్రెస్ ప్రభుత్వానికి పేద ప్రజానీకం తరువున కృాఎతజ్ఞతలు తెలిపారు. గతంలో కేసీఆర్ 10 ఏళ్ళ బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో పురుగులు పట్టిన దొడ్డు బియ్యం సరఫరా చేయడంతో ఆ బియ్యం తినలేక ఎన్నో పేద కుటుంబాలు పస్తులు ఉండే పరి స్థితి నెలకుందన్నారం.దీంతో దొడ్డు బియ్యం దొడ్డిదారిన మిల్లర్ల చేతుల్లోకి వెళ్ళాయని ఆరోపించారు. కానీ ప్రజా ప్రభుత్వంలో అలాంటి పరిస్థితి ఉండకూడదని భావించిన సీఎం రేవంత్ రెడ్డి పేదలకు సన్నబియ్యం ఇస్తున్నారని పిట్టల నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాల రాజు యాదవ్, ధరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సత్కారాలు :



రవీంద్రభారతి లో యువకళావాహిని ఆధ్వర్యంలో సినీ దిగ్గజాల పేరున ఇచ్చిన పురస్కారాల సభలో వీసీ ప్రొఫెసర్ నిత్యానందరావు ; సారెపల్లి కొండలరావు తదితరులు.: ముషీరాబాద్/ రవీంద్రభారతి మేజర్ న్యూస్

# రక్తదానం చేద్దాం -ప్రాణదాతలుగా నిలుద్దాం

## రక్త దాతలకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమంలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ కాలనీలో మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్త దాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసిన రక్త దాతలకు గవర్నర్ ఆఫ్ తెలంగాణ స్టేట్ వారి సర్టిఫికెట్లను బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, పూర్వ సివిల్ సప్లై డిస్ట్రిక్ట్ మేనేజర్ కట్ట బాల రాజ్, సభాధ్యక్షులు ప్రముఖ కవి, రచయిత కోయి కోటేశ్వర్‌రావులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన సామాజిక కార్యకర్త, మదర్ తెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ కు అభినందనలు తెలుపుతు సమాజం హితం కోరుతు సొసైటీ చేస్తున్నకృషి సంతోషదాయకమన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని తద్వారా రక్త అందక వీడుతున్న వారికి ప్రాణదాతలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ సభ్యులు చేపూరి సునీత, సుజాత, మేరీ ఉమ, యోగిత, రాజు, సంతోష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులతో పోరాటాలను ఆపలేరు : బీజేపీ రాష్ట్ర ఓ.బి.సి నాయకులు శ్రీనివాస్ గౌడ్



కూకట్పల్లి మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని చెప్తూ... ప్రజా హక్కులను కలరస్తుందని, అరెస్టులతో పోరాటాలను ఆపలేరని బీజేపీ రాష్ట్ర ఓ.బి.సి నాయకులు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఎచ్.సి.యు భూముల వేలంపాటుకు వ్యతిరేకంగా విద్యార్థులకు మద్దతుగా పిలువునిచ్చిన బీజేపీ నాయకులను ముందస్తు అరెస్ట్ లో భాగంగా మంగళవారం పలువురు బీజేపీ నాయకులను కూకట్పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో బీజేపీ రాష్ట్ర ఓ.బి.సి నాయకులు శ్రీనివాస్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు నర్సింగ్, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు, డివిజన్ నాయకులు శంకర్ రెడ్డి, విశాల్ సాగర్, బాల కుమార్, మంజునాథ్, సంతోష్ గుప్తా తదితరులు ఉన్నారు.

## అంకుర హాస్పిటల్స్ విస్తరణకు ఆసియా అభివృద్ధి బ్యాంకు భారీ నిధులు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : మహిళలు మరియు పిల్లల కోసం సూపర్-స్పెషాలిటీ టెరిషియరి మరియు క్వాటర్నరీ కేర్ సేవలలో ప్రత్యేకత కలిగిన ప్రముఖ ఆరోగ్య సంరక్షణ ప్రదాత అంకుర ఆసుపత్రి, ఆసియా అభివృఎద్ధి బ్యాంకు (గా) నుండి 165 కోట్ల రూపాయల నిధులను విజయవంతంగా అందుకున్నట్లు వెల్లడించింది. ఈ వ్యూహాత్మక పెట్టుబడి అంకుర యొక్క ప్రతిష్టాత్మక విస్తరణ ప్రణాళికలకు మద్దతు ఇవ్వనుంది. భారతదేశం అంతటా దాని మార్కెట్ కార్యకలాపాలను బలోపేతం చేయడానికి, ఆరోగ్య సంరక్షణ అవకాశాలను మెరుగుపరచడానికి దాని దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుంది.అంకుర హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృఎష్ణ ప్రసాద్ ఉన్నం ఈ ముఖ్యమైన మైలురాయి గురించి తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ఆసియా అభివృఎద్ధి బ్యాంకు నుండి ఈ ముఖ్యమైన ఆర్థిక సహాయం అందుకోవడం భారతదేశంలో మహిళలు, పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచాలనే మా నిబద్ధతకు నిదర్శనం అని తెలిపారు. ఇది మా పీడియాట్రిక్, ప్రసూతి మరియు గైనకాలజీ సేవలను మెరుగుపరచడానికి, మా సౌకర్యాలను విస్తరించడానికి, మరిన్ని కుటుంబాలను చేరుకోవడానికి, వారు అత్యున్నత ప్రమాణాలతో కూడిన సంరక్షణను పొందేలా చూసుకోవడానికి వీలు కల్పిస్తుందన్నారు.విస్తరణ వ్యూహంలో భాగంగా, అంకుర హాస్పిటల్స్ భారతదేశంలోని కీలక నగరాల్లో కొత్త అత్యాధునిక సౌకర్యాలను ఏర్పాటు చేయడంపై దృఎష్టి సారించింది.ప్రసూతి మరియు గైనకాలజీలో ప్రపంచ స్థాయి సంరక్షణను అందించడంలో అంకుర హాస్పిటల్స్ ప్రత్యేకత కలిగి ఉంది. సాధారణ ప్రసవాలు, సిజేరియన్ విభాగాలు, సంతానోత్పత్తి చికిత్సలు, హై-రిస్క్ ప్రసూతి, సమగ్ర ప్రినేటల్ మరియు ప్రసవానంతర సంరక్షణ వంటి సేవలను అందిస్తుంది. ఈ ఆసుపత్రిలో లాపరోస్కోపిక్ శస్త్రచికిత్సలు మరియు వివిధ స్త్రీ జననేంద్రియ పరిస్థితులకు చికిత్సతో సహా గైనకాలజీలో అధునాతన శస్త్రచికిత్స పరిష్కారాలు కూడా ఉన్నాయి.అలాగే, అంకుర హాస్పిటల్స్ అధునాతన నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్, అన్ని పీడియాట్రిక్ సబ్-స్పెషాలిటీలు, పీడియాట్రిక్ సర్జరీ, పిల్లల అభివృఎద్ధి, పిల్లలకు ప్రవర్తనా ఆరోగ్యం వంటి ప్రపంచ స్థాయి సేవలను అందించడానికి కట్టుబడి ఉంది.ఏడిబి మద్దతుతో, అంకుర హాస్పిటల్స్ దాని సౌకర్యాలను మెరుగుపరచడానికి, దాని ప్రభావాన్ని విస్తృఎతం చేయడానికి, భారతదేశం అంతటా అసాధారణమైన సంరక్షణను అందించడం కొనసాగించడానికి సిద్ధంగా ఉంది.

# 'ఇంద్రియా' జ్యువెలరీ షోరూమ్ ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆభరణాల ప్రియుల ప్రియమైన గమ్యస్థానంగా మారడమే లక్ష్యంగా 'ఇంద్రియా' ఆదిత్య బిర్లా జ్యువెలరీ విస్తరణ చేపట్టింది. అందులో భాగంగా ఏఎస్ రావు నగర్లో తన మూడో షోరూమ్ను ప్రారంభించింది. కేవలం వారం రోజుల్లోనే కొండాపూర్, కొంపల్లి ప్రాంతాల్లో షోరూమ్లు ప్రారంభించిన తర్వాత ఇప్పుడు ఈ స్టోర్ ప్రారంభించడం ద్వారా ఇంద్రియా హైదరాబాద్ మార్కెట్లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. ఈ సందర్భంగా ఇంద్రియా సీఈఓ సందీప్ కోహ్లీ మాట్లాడుతూ దేశవ్యాప్త విస్తరణలో భాగంగా దక్షిణాదిలోకి ప్రవేశించామన్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో మరిన్ని దుకాణాలు ప్రారంభించాలన్న ప్రణాళికలు ఉన్నాయన్నారు. హైదరాబాద్ చాలా కాలంగా అద్భుతమైన ఆభరణాలకు పర్యాయపదంగా ఉందన్నారు. ఇది దాని రాజ వారసత్వం, సాంస్కృఎతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. ముత్యాల నగరం అని పిలువబడే ఈ నగరం చక్కటి హస్తకళకు ప్రసిద్ధి చెందిందన్నారు. క్లిష్టమైన కుందన్, పోల్కి డిజైన్లతో పాటు బస్రా ముత్యాల కళాత్మక ఆకర్షణ ఈ నగరానికి ప్రత్యేక గౌరవాన్ని తీసుకువచ్చాయన్నారు. హస్తకళను గౌరవించే హైదరాబాద్ ఇప్పటికి సంప్రదాయ ఆభరణాల శైలిని ప్రదర్శించే ఒక ప్రధాన గమ్యస్థానంగా ఉందన్నారు. భారతదేశంలో 18 స్టోర్లను నెలకొల్పిందన్నారు. వీటిలో ఢిల్లీలో ఐదు, ముంబయిలో మూడు, అహ్మదాబాద్, జైపూర్, పుణే, హైదరాబాద్లో రెండు చొప్పున, ఇండోర్, సూరత్లో ఒక్కొక్కటి ఉన్నాయన్నారు. 15,000 పైగా ఎంపిక చేసిన ఆభరణాలు, 5,000 పైగా ప్రత్యేక డిజైన్లతో ఇంద్రియా ఆభరణాల ప్రేమికుల కోసం అపూర్వమైన ఎంపికను అందిస్తుందన్నారు. ఇది దక్షిణాదిలో బ్రాండ్ అభివృఎద్ధికి బలమైన వేదికను సిద్ధం చేస్తుందన్నారు. ఆభరణాలు ఇప్పుడు కేవలం పెట్టుబడిగా మాత్రమే కాకుండా, వ్యక్తిత్వాన్ని తెలియజేసే ప్రత్యేక ప్రతీకగా మారుతున్నాయని చెప్పారు. ఇంద్రియాలో అపురూపమైన డిజైన్లు కలవన్నారు. ప్రాచీన సాంస్కృఎతిక వారసత్వం, విలాసవంతమైన ఆభరణాలపై నమ్మకం కలిగిన హైదరాబాద్లో మా కొత్త షోరూమ్ను ప్రారంభించడం గర్వంగా ఉందన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## రంగారెడి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఈపూరి బద్రినాథ్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా ప్రవేశపెట్టిన రేషన్ ద్వారా పేదలకు సన్నబియ్యం పంపిణీ పథకాన్ని చంపపేట డివిజన్ లోని కర్మఘాట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా బద్రినాథ్ మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ ద్వారా అందించే సన్నబియ్యం పథకం దేశంలోనే ప్రతిష్టాత్మకమైనదని కొనియాడారు. మాజీ పార్లమెంట్ సభ్యులు, ప్రచార కమిటీ చైర్మన్ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ మధు యాస్కి గౌడ్ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం చంపాపేట డివిజన్ కర్మన్ ఘాట్ గ్రామంలో రేషన్ షాప్ ద్వారా లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం అందించిన సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల హామీ కట్టుబడి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టడం గర్వించదగ్గ విషయమన్నారు. పేద ప్రజలు గుండె చప్పుడు మన ప్రజా ప్రభుత్వం అన్నారు.ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే ప్రభుత్వం ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కోయిలకొండ సునీల్ కుమార్, అల వెంకట్ రెడ్డి , గారాల ప్రవీణ్ గౌడ్, శుభోదయం కాలనీ అధ్యక్షులు గారాల శ్రీకాంత్ గౌడ్, దిలీప్ రెడ్డి ,బాబుగౌడ్, అనసూయ గౌడ్, కిరణ్ కుమార్ గౌడ్ ,గడ్డం వెంకటేశ్ ,కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ మైనారిటీ సెల్ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఉస్మాన్ రంజాన్ సందర్భంగా స్థానిక ముస్లిం సోదరులను కలిసి 'ఈద్ ముబారక్' తెలిపారు
**-(మల్కాజిగిరి, మేజర్ న్యూస్):**



పవిత్ర రంజాన్ పర్వదినం పురస్కరించుకుని మౌలాలికి చెందిన ముస్లింలు, స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ను కలిసి షీర్ కుర్మా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వారికి స్వీట్ తినిపించి, రంజాన్ ముబారక్ తెలిపారు.
**- (మల్కాజిగిరి, మేజర్ న్యూస్)**

# మల్కాజిగిరిలో 'పండుగలా...సన్న బియ్యం పంపిణీ'

### సన్నబియ్యం పంపిణీ పథకానికి విశేషంగా జన స్పందన: ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత








మల్కాజిగిరి, మేజర్ న్యూస్: దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం మల్కాజిగిరి లో మంగళ వారం పలు డివిజన్ లలో ఘనంగా ప్రారంభ మైంది. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ ప ర్సన్ కాల్వ సుజాత ముఖ్య అతిథిగా హాజరై మల్కాజిగిరిలోని రేషన్ దుకాణం వద్ద సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ఆమె కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉచితంగా సన్నబియ్యం పంపిణీ పథకానికి..పేదలు ఘన హారతి పడుతున్నారని, వారి నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. సన్న బియ్యం బాగున్నాయని, ఇవి తీసుకున్న పేదలు సీఎం రేవంత్ రెడ్డికి చేతులెత్తి దండం పెడుతున్నారని ఆమె తెలిపారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, యువనేత రాహుల్ గాంధీ మార్గదర్శకత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో చాలా ఏళ్ళకు పేదల సంక్షేమ పాలనను చూశామని, నాటి ఇందిరమ్మ పాలన గుర్తుకు వస్తుందని పేదలు సంతసం వెలిబుచ్చారన్నారు. సోనియా,రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి పది కాలాల పాటు చల్లంగ ఉండాలని మల్కాజిగిరిలో పేదలు ముఖ్యంగా మహిళలు ఆశీర్వదిస్తున్నారని కాల్వ సుజాత చెప్పారు.

★ **పలు డివిజన్ లలో...** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ రేషన్ ఢీలర్, కాంగ్రెస్ నాయకులతో కలిసి సన్నబి య్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదే విధంగా మల్కాజిగిరి,గౌతంనగర్,వినాయక్ నగర్, మౌలాలి డివిజన్ లకు చెందిన కాంగ్రెస్ నాయకులు వివిధ రేషన్ దుకాణా లను సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్నబియ్యం పంపిణీ కార్య క్రమాన్ని పర్యవేక్షించారు.మల్కాజిగిరి 140 డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్కాజ్గిరి బస్తి, ఓల్డ్ నేరేడ్మెట్, భగత్ సింగ్ నగర్ బస్తిలో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి డివిజన్ అధ్యక్షు డు జీడి సంపత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రేషన్ షాప్ డీలర్ ద్వారా డివిజన్ లోని ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేశారు.

★ **సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం...** సన్నబియ్యం తీసుకున్న పేద మధ్య తరగతి ప్రజల నుంచి అనూహ్య స్పందన రావడం తో కాంగ్రెస్ నాయకులు ఫుల్ జోష్ వచ్చింది. ఈ సందర్భంగా వినాయక్ నగర్ లో సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి కాంగ్రెస్ నాయకులు పిట్టల శ్రీనివాస్, పిట్టల నాగరాజు, బాలరాజు యాదవ్ ,ధరణ్ కుమార్ తదితరులు పాలా భిషేకం చేసి సీఎంకు, రాష్ట్ర మంత్రులకు , కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపా రు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు బీకే శ్రీనివాస్, సానాది శంకర్, సిరిగిరి రాజు, ప్రవీణ్, కన్నెమల్ల నాగరాజు, ఆగమయ్య, కొండ గౌడ్, సాయినాథ్ గౌడ్, భాస్కర్, సంజయ్ కుమార్, రాజశేఖర్, మోర శ్రీకాంత్ ముదిరాజ్, శోభన్ బాబు, లక్ష్మీపతి, వినయ్ నిరుగొండ, సాయిబాబా, అరుణ్ గోగీకర్, యూత్ నాయకులు నగేష్, సాయి గౌడ్, సాయినాథ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

### సన్న బియ్యం పంపిణీ పథకం

# చరిత్రలో నిలిచిపోతుంది

### బొంతు శ్రీదేవి యాదవ్



కాప్రా :మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నడుస్తుందని, పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా సన్న బియ్యంను అందించాలనే గొప్ప ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ఉగాది పర్వదినాన పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇందులో బాగంగాఆహార భద్రత కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చర్లపల్లి డివిజన్ లోని సాయినగర్ కాలనీ ,చిన్న చర్లపల్లి,పెద్ద చర్లపల్లి,ఐజీ కాలనీ రేషన్ షాపులలో మంగళ వారం కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వాలు మాట ఇచ్చి మరచి పోయాయని, కాంగ్రెస్ ప్రభుత్వంమాట ఇచ్చిన మాటను నిలబెట్టుకొని సన్న బియ్యం పంపిణీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాం రెడ్డి,పసిడెంట్ వెంకట్ రెడ్డి,ఏ ఎం సీ డైరెక్టర్ బాల్ రెడ్డి, బొడిగె ప్రభు గౌడ్ ,శ్రీకాంత్ యాదవ్,గోపాల్ యాదవ్,ఆనంద్ రాజు గౌడ్,బాల్ నర్సింహ,ఎస్.రాజు ,తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : .ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయమని, నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా ఈ నెల 6వ తేదీన పలు ప్రాంతాల్లో జరగబోయే శ్రీ రామ నవమి ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.



## అంబేద్కర్, జగ్జీవన్ రామ్ కొత్త విగ్రహాలకు ఏర్పాట్లు : ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో: సీతాఫలమండీ లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల కొత్త విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని, వివిధ సంస్థలు సద్వినియోగం చేసుకొని మహనీయుల స్ఫూర్తి ప్రజలకు చేరేలా కృషి చేయాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు. సీతాఫలమండీ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సీనియర్ నాయకుడు జి. చంద్రశేఖర్ నేతృత్వంలోని కొత్త కమిటీ ప్రతినిధులు పద్మారావు గౌడ్ ను ఆయన నివాసంలో కలుసుకున్నారు. వారిని ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ అభినందించారు. అణగారిన వర్గాల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని, తమ ప్రయత్నాలు అందరికీ చేర్చడంలో సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. చంద్రశేఖర్ నేతృత్వంలోని కొత్త కమిటీ పేదల సంక్షేమానికి కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో నేతలు గడ్డం ప్రసాద్, చలపతి, గిరి, కృష్ణ, లలిత, రాజేశ్వర్ రావు, గోవర్ధన్, విద్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సన్న బియ్యం పంపిణీ : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని గ్రామపంచాయతీ రేషన్ షాపు నందు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించి లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చినటువంటి వాగ్దానం ప్రకారంగా తెల్ల రేషన్ కార్డుదారులకు మంగళవారం నుండి సన్నబియ్యం అందజేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి విచ్చేసి గ్రామపంచాయతీ రేషన్ షాపు నందు మొదలై, రాజీవ్ గృహకల్ప వద్ద రెండు చోట్ల, ఎస్సీ కాలనీ అంబేద్కర్ స్టాచ్యూ వద్ద అనంతరం ఫేస్ 1 రేషన్ షాప్ వద్దకు వచ్చి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరికీ బియ్యం అందేలా చూడమని డీలర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఏమ్ సి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ టేకుల ప్రవీణ్ రెడ్డి, డివిజన్ ల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, కె ఎస్ ఆర్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీలకు పట్టం కట్టింది కాంగ్రెస్ పార్టీ

● బీసీ రిజర్వేషన్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే ● యావత్ బీసీ సమాజం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు

● బీజేపీ నాయకులు బీసీల వైపా...అగ్రవర్ణాల వైపా ● బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని నెరవేర్చినటువంటి కాంగ్రెస్ పార్టీ...బీసీల దశాబ్దాల కల అయిన బీసీ రిజర్వేషన్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు యావత్ తెలంగాణ బీసీ సమాజం కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటుందని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు.మంగళవారం ఆయన న్యూడిల్లీలోని తెలంగాణ భవన్లో బీసీ సంఘాల నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు.బీసీల పక్షపాతి అని, దేశ ప్రధాని పీఎం మోదీ కూడా బీసీ అని బీజేపీ నాయకులు గొప్పగా చెప్పుకుంటున్నారని, మరి ఇప్పుడు తెలంగాణలో బీజేపీ నాయకులు బీసీల వైపు ఉంటారో.... అగ్రవర్ణాల వైపు ఉంటారో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, ఎవరి పక్షాన నిలబడి పోరాడుతారోనని తెలంగాణ సమాజం అంతా గమనిస్తుందని చెప్పారు.పేదల వైపు ఉండి న్యాయం చేస్తారా లేక పెత్తందార్ల వైపు మొగ్గు చూపుతారా చెప్పాలని ప్రశ్నించారు.దేశంలో కులగణన చేపడతామని చెప్పి మూడు సార్లు ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోదీ గారు ఆ హామీని నెరవేర్చకుండా కనీసం కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ కూడా ఏర్పాటు చేయని దుస్థితిలో ఉన్నారన్నారు.రాహుల్ గాంధీ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తీర్మానం చేయడం హర్షణీయమన్నారు.అసెంబ్లీలో తీర్మానం చేసిన బిల్లును పార్లమెంటులో కూడా ఆమోదం తెలపాల్సిన బాధ్యత బీజేపీపై ఉందన్నారు. తెలంగాణలో ఉన్న అన్ని పార్టీలకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సంఘాల నాయకులు బుధవారం దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరగనున్న మహా ధర్నాకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక రైల్లో తెలంగాణకు చెందిన బీసీ నాయకులంతా వస్తున్నారని, అన్ని సంఘాలు బాధ్యతగా తీసుకొని ప్రతి ఒక్కరూ హాజరు కావాలని కోరారు. రిజర్వేషన్లు ఎవరిచ్చే బిక్ష కాదని, ఇది బీసీల హక్కు అని, పార్లమెంటు మీద ఒత్తిడి పెంచి 42 శాతం బీసీ రిజర్వేషన్లకు ఆమోదం పొందేలా పోరాడాలని అన్ని పార్టీల, సంఘాల నాయకులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అద్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్, ఓబీసీ మేధావుల ఫోరం జాతీయ అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ, ఎంబిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు బడేసాబ్, బీసీ పొలిటికల్ జెఏసి యువజన విభాగం అధ్యక్షుడు చింతపల్లి సతీష్, నాయకులు వివి గౌడ్, అంజన్న యాదవ్, దేవర శివ, రాఘవేందర్, రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ ఉద్యమకారులకు తాము అండగా నిలుస్తామని, వారి సాధక బాధకాల పట్ల ఉద్యమ నాయకుడిగా తనకు పూర్తి అవగాహన ఉందని సికింద్రాబాద్ శాసన సభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశానుసారం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశం ఉద్యమకారులకు 250 గజాల స్థలం 25 వేల పెన్షన్స్ సౌకర్యంతో పాటు సంక్షేమం బోర్డు ఏర్పాటు చేయాలనే డిమాండుతో ఏప్రిల్ 21న జరగబోయే ప్లీనరీ సమవేశ సంబంధించిన పోస్టర్ రిలీజ్ కార్యక్రమం మంగళవారం పద్మారావు గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యులు జానకి రెడ్డి, రాంబాబు ముదిరాజ్, దయానంద్ గంగాపుత్ర, జగన్ యాదవ్, ఆర్కే భూపాల్, లక్ష్మణ్, నరసింహ చారి, అమర్, సత్తన్న, నాగరాజు, శివ్ నేత, రాజేష్, లలిత, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ట్రోపరేసిస్ లక్షణాలు, నిర్ధారణ, అధునాతన చికిత్స విధానం

## డా. వి. వంశీధర్ రెడ్డి ,కన్సల్టెంట్ గాస్ట్రోఎంటరాలజిస్ట్, యశోద హాస్పిటల్స్ ,

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): గ్యాస్ట్రోపరేసిస్ : మనం నోటి ద్వారా తీసుకునే ఆహారం జీర్ణాశయంలోకి వెళ్తుంది, తీసుకున్న ఆహారాన్ని జీర్ణం చేయగా మిగిలిన వ్యర్థాలను జీర్ణవ్యవస్థ బయటకు పంపిస్తుంది. మనం తీసుకున్న ఆహారం అత్యధిక భాగం చిన్న ప్రేగులో జీర్ణం అవుతుంది. ఒకొక్కసారి చిన్న ప్రేగులో ఆహార కదలికలు నెమ్మదించడం జరుగుతుంది దీనినే గ్యాస్ట్రోపరేసిస్ అంటారు. ఇలా జీర్ణక్రియ నెమ్మదించడం అనారోగ్యానికి దారి తీస్తుంది. గ్యాస్ట్రోపరేసిస్ వ్యాధికి పోషకాహార లోపం, ఇతర అనారోగ్యాలు కూడా కారణామవుతాయి. గ్యాస్ట్రోపరేసిస్ లక్షణాలు : సాధారణంగా గ్యాస్ట్రోపరేసిస్ ఉన్నవారికి కడుపు ఉబ్బరం, అజీర్తి, కొంచెం ఆహారం తీసుకోగానే కడుపు నిండిపోయిన భావన, అధిక సమయం ఆకలి లేకపోవడం, వాంతులు, కడుపు పైభాగంలో నొప్పి, గుండెల్లో మంట, రక్తంలోని చక్కెర స్థాయిలో హెచ్చు తగ్గులు, మలబద్ధకం మొదలైన లక్షణాలు ఉంటాయి. గ్యాస్ట్రోపరేసిస్ నిర్ధారణ : గ్యాస్ట్రోపరేసిస్ నిర్ధారణ చేయడానికి గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ పేషేంట్ కు కొన్ని పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. ఆ పరీక్షలు క్రింది విధంగా ఉంటాయి. శారీరక పరీక్షలు, ఇతర అనారోగ్య చరిత్ర : గ్యాస్ట్రోపరేసిస్ నిర్ధారణ కోసం పేషేంట్ గతంలో కలిగిన అనారోగ్యం గురించి, పేషేంట్ వాడిన మందుల గురించి గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ పరిశీలిస్తారు. కొన్నిసార్లు పేషేంట్ కుటుంబ ఆరోగ్య చరిత్ర కూడా అవసరమవుతుంది. ఒకవేళ పేషేంట్ లో పోషకాహారలోపం లేదా నిర్జలీకరణం ( డీహైడ్రేషన్) లక్షణాలను తెలుసుకోవడానికి శారీరక పరీక్షలు చేయాలి. కాలేయం పనితీరు, మూత్రపిండాల పనితీరు, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలలో హెచ్చు తగ్గులు, రక్తహీనత, మధుమేహం, ఎలక్ట్రోలైట్ అసమతుల్యత మొదలైన వివరాలను తెలుసుకోవడానికి రక్తపరీక్ష చేయాలి. ఎలక్ట్రోగ్యాస్ట్రోగ్రఫీ: ఈ పద్ధతిలో ఎలక్ట్రోడులను పేషేంట్ కడుపు పైన అమర్చుతారు, వీటి ద్వారా కడుపులో జరుగుతున్న చర్యలను,ఆహార కదలికలను తెలుసుకుంటారు. ఈ విధానం కూడా ఈసీజీ పద్ధతి లాగానే ఎలక్ట్రోడ్ల ద్వారా కడుపు లోపల కదలికలను గమనిస్తారు. గ్యాస్ట్రోపరేసిస్, ఫంక్షనల్ డిస్పెప్సియా వంటి వివిధ జీర్ణశయాంతర రుగ్మతలను నిర్ధారించడంలో ఇది సహాయపడుతుంది.అప్పర్ ఎండోస్కోపీ ఇమేజింగ్ టెస్ట్: పేషేంట్ కడుపు లోపలి భాగం లేదా



అన్నవాహికలోపలి భాగం చూడవలసి వస్తే ఎండోస్కోపీ పరీక్ష చేస్తారు, ఈ విధానంలో ఒక కెమెరా కలిగిన ఒక ట్యూబ్ ను నోటినుండి లోపలికి పంపిస్తారు, ఆ కెమెరా ద్వారా తీసుకున్న ఇమేజ్ లను బట్టి పేషేంట్ యొక్క పరిస్థితి నిర్ధారణ చేస్తారు.సింటిగ్రఫీ : పేషేంట్ శరీరంలో ఆహార కదలికల వేగాన్ని తెలుసుకోవడానికి ఈ పరీక్షను నిర్వహిస్తారు, ఈ పద్ధతిలో గామా కిరణాల ద్వారా పేషేంట్ శరీరాన్ని స్కాన్ చేస్తారు. మరో పద్ధతిలో రేడియో యాక్టివ్ పదార్థాన్ని(హాని కలిగించనిది) పేషేంట్ కు ఇంజెక్షన్ ద్వారా లేదా నోటి ద్వారా జీర్ణాశయంలోకి పంపించి దాని కదలికల ద్వారా పేషేంట్ గ్యాస్ట్రిక్పరేసిస్ నిర్ధారణ చేస్తారు. గ్యాస్ట్రోపరేసిస్ చికిత్స:. పేషేంట్ యొక్క గ్యాస్ట్రోపరేసిస్ తీవ్రతను బట్టి చికిత్స అందించడం జరుగుతుంది, గ్యాస్ట్రోపరేసిస్ కొన్నిసార్లు మందులతో నయం ఐతే, కొన్నిసార్లు శస్త్రచికిత్స కూడా అవసరమవుతుంది. గ్యాస్ట్రోపరేసిస్ చికిత్సలో వైద్య నిర్వహణ చాలా ముఖ్యమైనది, జీ - పిఓఈఎం ద్వారా ఎండోస్కోపిక్ పైలోరోమైయోటమీ పద్ధతిలో గ్యాస్ట్రోపరేసిస్ కు చికిత్స అందించవచ్చు, ఈ పద్ధతిలో చికిత్సకు స్పందించకపోతే శస్త్రచికిత్స చేయాలి. పేషేంట్ కడుపు ఖాళీ చేయాడానికి, పైలోరిక్ స్పింక్టర్ మరియు గ్యాస్ట్రిక్ ఎలక్ట్రికల్ స్టిమ్యులేషన్ లోకి బోటాక్స్ ఇంజెక్షన్ ఇవ్వడం మొదలైన గ్యాస్ట్రిక్ చికిత్సను గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ సూచించవచ్చు. తీవ్రమైన గ్యాస్ట్రోపరేసిస్ కేసులలో గ్యాస్ట్రిక్ బైపాస్ సర్జరీ పైలోరోప్లాస్టీ వంటి శస్త్రచికిత్సలు అవసరం అవుతాయి. ఈ చికిత్సల ద్వారా పేషేంట్ జీర్ణక్రియను మెరుగుపరచవచ్చు. పేషేంట్ యొక్క గ్యాస్ట్రోపరేసిస్ సమస్యను నయం చేయడానికి అందరికీ ఒకేరకమైన చికిత్స అందించడం కుదరదు, పేషేంట్ యొక్క లక్షణాలను పూర్తిగా అధ్యయనం చేసిన తర్వాత అతనికి చేయాల్సిన చికిత్సను గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ సూచిస్తారు. ఒక వ్యక్తి నుండి మరో వ్యక్తికీ ఈ చికిత్స విధానం మారుతూ ఉంటుంది.

## 'శ్రీసత్యసాయి శతజయంతి సేవలు' : మధుసూదన్‌రావు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : శ్రీసత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో అశోక్‌నగర్ కమ్యూనిటీ హాల్ పార్క్ సమీపంలో స్వామి 100వ జయంతి సందర్భంగా 100రోజులపాటు రాగిజావ పంపిణీ నిర్వహిస్తున్నారు.ప్రతినెల 2, 3వ ఆదివారం 400మందికి ఆహార పంపిణీ జరుగుతుంది.3వ ఆదివారం అశోక్‌నగర్ కమ్యూనిటీ హాల్లో ఉచిత మెడికల్ క్యాంపు, మందుల ఉచిత పంపిణీ నిర్వహిస్తున్నారు.ఈనెల 6నుండి ఉప్పల్ బస్టాప్‌లో వేసవి వాటర్ క్యాంపును నిర్వహిస్తున్నారుప్రతిసెంటర్‌లో 40మంది బాలల చొప్పున .బాలవికాస్ సెంటర్స్ -4 నిర్వహిస్తున్నారు.త్యాగరాయగానసభ సమీపంలో, అశోక్‌నగర్ కమ్యూనిటీ హాల్ ,ప్రేమసాయి మందిరం, దోమలగూడ వినాయక టెంపుల్లో నిర్వహిస్తున్నారు. ఒక్కో సెంటర్‌లో ప్రతి ఆదివారం శ్లోకాలు,పద్యాలు, వ్యక్తిత్వ వికాసం, సమ్మర్‌క్యాంపు నిర్వహిస్తున్నారు. సుమారు 100మంది బాలలు ఈ వేసవి క్యాంపులో పాల్గొంటున్నారు.ఈ శ్రీసత్యాసాయిసేవా సమితిలో 80మంది సభ్యులు ఉన్నారు.మధుసూదన్‌రావు(సత్యసాయి సేవాసమితి సభ్యుడు),సమితి కన్వీనర్ రామకృష్ణ,సేవాదళ్ కో-ఆర్టినేటర్ ప్రసాద్‌రెడ్డి,వేణుగోపాల్‌తో పాటు మహిళా కోఆర్డినేటర్లు ఈ సేవల్లో పాల్గొంటున్నారు. శ్రీసత్యసాయి సేవాసమితి హిమాయత్‌నగర్ విభాగం ఈ సేవలను అందిస్తుందని నిర్వాహకులు తెలిపారు.

## ఎఫ్‌సిఐ కాలనీలో యుజిడి పైప్ లైన్ పనులకు ఎమ్మెల్యే దేవిరెడ్డి శంఖుస్థాపన



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్‌సిఐ కాలనీ ఫేస్ -2లో నూతనంగా నిర్మించనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు మంగళవారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి శంఖుస్థాపన చేశారు. వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్‌సిఐ కాలనీ నుండి ఆర్టీసి కాలనీ వరకు దాదాపు 450 యం.యం. డయా పైప్ లైన్ వేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్, మధుగౌడ్, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ అమలు చేయాలి :వడ్డెర సంఘం

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :బీసీ ల పోరుగర్జనకు ఢిల్లీకి బయలుదేరిన వెళ్లిన వడ్డెర సంఘం నాయకులు కార్యకర్తలు వందలాదిగా ఢిల్లీ నగరానికి తరలి వెళ్లారు. దేశవ్యాప్తంగా కుల గణన జరగాలని జంతర్ మంతర్ దగ్గర ధర్నాలో పాల్గొనడానికి అఖిల పక్షం నేతలు హాజరుకానున్నారు.తెలంగాణ 42 శాతం రిజర్వేషన్ రాష్ట్రంలో అమలు చేయడా నికి అసెంబ్లీ బిల్లు పాస్ చేసింది. కేంద్రంలో కూడా త్వరగా అమలు చేయాలని అదేవిధంగా దేశవ్యాప్తంగా కులగనన నిర్వహించాలని వడ్డెర సంఘం డిమాండ్ చేయడం జరుగుతుంది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న వడ్డెర సంఘం లక్ష్యసాధన రాష్ట్ర అధ్యక్షుడు జరిపిటి సత్యనారాయణ రాజు వడ్డెర సంఘం తెలంగాణ (గన్నుదెబ్బ) రాష్ట్ర అధ్యక్షుడు ఎత్తరి అంతయ్య వడ్డెర సంగం ముఖ్య సలహాదారుడు



డాక్టర్ ఓర్సు కృష్ణయ్య గారు హైదరా బాద్ నగర అధ్యక్షుడు మక్కాలి పెంటేష్ వల్లపు లక్ష్మీనారాయణ శివరాత్రి అంజయ్య పల్లపు గణేష్ డి అనంతరావు మోహన్ కుమార్ కుమార్ శాంత కుమార్ వెంకట కృష్ణ బాలరాజు బాలకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు

# ఈ సమావేశాల్లోనే కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బిసి బిల్లును ఆమోదింపజేయాలి

● పార్లమెంట్‌లో బీసీ బిల్లు ఆమోదించకుండా కిషన్ రెడ్డి సంజయ్ తెలంగాణకు వస్తే తరిమి కొడతారు ● బీసీలకు బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒక న్యాయం ఇతర రాష్ట్రాల్లో మరొక న్యాయమా ? ● 42 శాతం బిసి బిల్లును పార్లమెంట్ ఆమోదించనట్లయితే తెలంగాణ ఉద్యమం తరహాలో మరో బిసి ఉద్యమం వస్తుంది ● అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్ల కల్పించిన కేంద్ర ప్రభుత్వం, అదే తరహాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేం దుకు రాజ్యాంగ సవరణ చేయాలని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్ర శాసన సభ చేసిన తీర్మానాన్ని ఈ పార్లమెంట్ సమావేశాలల్లో ఆమోదింప జేయాల్సిన బాధ్యత రాష్ట్ర బిజెపి నాయకులదేనని లేకపోతే వారిని రాష్ట్రంలో ఎక్కడికక్కడ అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్ లో బిసి రిజర్వేషన్లు చేర్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలని ఆయన కోరారు. బిజెపి రాష్ట్రంలో బిసి బిల్లుకు మద్దతు ఇవ్వగా, ముస్లిం రిజర్వేషన్ల సాకుతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ద్వంద విధానాలు అవలంబిస్తోందన్నారు. దీనిని అడ్డుకోవాల్సిన బాధ్యత కేంద్రమంతులు జి. కిషనెడ్డి, బండి సంజయ్లతోపాటు 6మంది ఎంపిలదేనని తెలిపారు. .50 రిజర్వేషన్ల సీలింగ్ కాలం చెల్లిందని, అగ్రవర్ణ రిజర్వేషన్లకు ఒక న్యాయం, బిసి రిజర్వేషన్లకు ఇంకొక న్యాయమా? అని ఆయన ప్రశ్నించారు. పార్లమెంట్ లో బిసి బిల్లును ఆమోదింపజేసేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని, బిజెపి అగ్రనాయకులను ఒప్పించే బాధ్యతను తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, బిసి ఉద్యమ నాయకుడిగా చెప్పకునే రాజ్యసభ సభ్యలు ఆర్ కృష్ణయ్యలు తీసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. లేకుంటే వారికి రాష్ట్రంలో తగిన గుణపాఠం తప్పదని గుంజ శ్రీనివాస్ హెచ్చరించారు. కుల గణన విషయంలో మోసం చేసినట్లు 42 శాతం బిసి రిజర్వేషన్ కూడా మోసం చేస్తే సహించేదిలేదన్నారు. 42 శాతం బిసి బిల్లును పార్లమెంట్ ఆమోదించిన అనంతరమే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణాలో అడుగుపెట్టాలని, లేనట్లయితే ప్రజలు వారిని తరిమితరిమి కొడతారని ఆయన హెచ్చరించారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో బిసి బిల్లు ఆమోదం పొందనట్లయితే తెలంగాణాలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు తీవ్ర అన్యాయం జరిగే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. బిసి బిల్లును ఆమోదించడంతో పాటు దేశవ్యాప్తంగా జనగణనలో బిసి కులగణన చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## నిరుపేదల విద్యాభివృద్ధికి దాతలు సహకరించాలి : ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్

కొంపల్లి మేజర్ న్యూస్ : నిరుపేదల విద్యాభివృాఎద్ధికి దాతల సహకారం ఎంతో గొప్పదని, నిరుపేదల విద్యాభివృాఎద్ధికి దాతలు సహకరించాలని హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ కోరారు. మంగళవారం నిరుపేద విద్యార్థులకు దాతల సహకారంతో హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. వైద్య విద్యార్థిని రాత్లవాత్ సునీతకి దాత జి. శ్రీనివాస్ డిఈ విద్యుత్ శాఖ వారి సహకారంతో రూ.2,0000, బీటెక్ విద్యార్థిని కొత్తపల్లి ప్రత్యూషకి దాతలు కె. సురేష్ సూపరిండెంట్ ఇంజనీర్, పి. ఇంద్రాణి ఏడిఈ విద్యుత్ శాఖ వారు సహకారంతో రూ. 12,000 ఇద్దరు విద్యార్థినిలకు మొత్తం రూ.32,000 ఆర్థిక సాయాన్ని అందించారు. రాత్లవాత్ సునీతకి కరీంనగర్ చల్మెడ ఆనందరావు వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నది కుటుంబ నేపథ్యం సైదాబాద్ సింగరేణి కాలనీలో నివాసం ఉంటూ తండ్రి ఆటో నడువుతున్నాడు తల్లి మతిస్థిమితతో ఆర్థికంగా ఇబ్బంది ఎదుర్కొంటున్న వైద్య విద్యార్థినీ కుటుంబానికి ఆసరాగా నిలబడ్డారు. మరో విద్యార్థిని సాయి బాబు నగర్ లో నివాసం రమేష్ లారీ డ్రైవర్ కుమార్తె ప్రత్యూష బీటెక్ మొదటి సంవత్సరం డి ఆర్ కె ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో మొదటి సంవత్సరం చదువుతున్నది. తండ్రి క్యాన్సర్ ఫోర్త్ స్టేజితో ఆర్థిక ఇబ్బంది ఎదుర్కొంటున్న కుటుంబానికి ఆసరాగా నిలబడ్డారు. ఇరు కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన దాతలకు విద్యార్థుల కుటుంబ సభ్యులు ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్ట్ మూడే లక్ష్మీ దేవి, కుల్లాయి నాయక్, రత్నావత్ చందు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు నాణ్యమైన ఆహారం అందించడమే లక్ష్యం : సునీల్ కుమార్ యాదవ్




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృాఎష్టిలో పెట్టుకుని, పేదలకు నాణ్యమైన ఆహారం అందించడమే లక్ష్యంతో తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు సునీల్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం కూకట్పల్లి నియోజకవర్గంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జవహర్ బాల్ మంచ్ స్టేట్ కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ బాలాజీ నగర్ డివిజన్ లో ఉన్న పలు రేషన్ దుకాణంలో తెల్లరేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పథకాని ప్రారంభించి, లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిట్టా సుశీల్ కుమార్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు రాహుల్ సింగ్ చౌహాన్, బాలాజీ నగర్ డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు అల్లావుద్దీన్, జాహిర్ యువజన కాంగ్రెస్ నాయకులు విశాల్,నంద కిషోర్, రాజు, కార్తీక్, ప్రేమ్, సంతోష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## డెలివరీ బాయ్స్‌కు అండగా నిలిచిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : క్షణాల్లో మనకు నిత్యఅవసర వస్తువులను, మన అవసరానికి అందించే ప్రముఖ కంపెనీ బిలింక్ ఇట్ లో పనిచేస్తూ ఆన్ లైన్ డెలివరీ చూస్తున్నా 100 మంది డెలివరీ బాయ్స్ లలో కొందరిని రోజువారి ఇన్సెంటివ్ ను పెంచమన్నందుకు, అవగాహన, సమాచార లోపం వల్ల ఇద్దరి మధ్య విభేదాలు వచ్చి సుమారు 30 మంది డెలివరీ బాయ్స్ ను గత వారం కిందట కంపెనీలో నుంచి తొలగించారు. అంతేకాదు మళ్లీ పనిలోకి తీసుకోలేము అని దృాఎఢంగా చెప్పేశారు. వారం నుంచి రోజువారి వేత్తనం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న డెలివరీ బాయ్స్ వడ్డేపల్లి రాజేశ్వరరావుని ఆశ్రయించగా, వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రముఖ కంపెనీ యొక్క యాజమాన్యాన్ని పిలింపించి ఇద్దరితో మాట్లాడి ఇరువురి మధ్య సయోధ్య కుదిరించారు. దూర ప్రాంతాల నుండి పొట్టచేత పట్టుకుని వచ్చినటువంటి గ్రామీణ యువతకు కంపెనీలో మళ్లీ అవకాశం కల్పించి, న్యాయం చేసి వారిని ఆదుకోవాలని తెలియజేశారు. రాజేశ్వరరావు చెప్పడంతో కంపెనీ నుంచి తొలగించిన వారిని మళ్లీ విధుల్లోకి తీసుకుంటామని సదరు యాజమాన్యం వారు రాజేశ్వరరావుకి హామీ ఇచ్చారు. క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు చాలా ప్రమాదకరమని, క్రమం తప్పకుండా పనిచేసుకుంటూ యాజమాన్యంతో మంచిగా ఉండాలని డెలివరీ బాయ్స్ కు రాజేశ్వరరావు సూచించారు.

## మజ్జిగ పంపిణీ కార్యక్రమం




సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండికి చెందిన బంగారి కృష్ణ ఆధ్వర్యంలో వేసవి తాపం నుంచి ఉపశమనం కోసం మంగళవారం రోజున పాదాచారులకు వాహనదారులకు చల్లటి మజ్జిగను అందించారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 30 మంది మహిళలకు గౌరవ సత్కారం




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ :మహిళా భవన్లో ముత్తూట్ ఫైనాన్స్ మరియు కొత్తపేట లైన్స్ క్లబ్ 320 గ్రా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో విశేషమైన సేవలు అందించిన 30 మంది మహిళలకు అవార్డులు అందజేసి సత్కరించారు. ఈ వేడుకలో ఎమ్మెల్సీ బొగారవు దయానంద్, జోనల్ మేనేజర్ బి. సంపత్, సుదర్శన్ లైవ్ టీవీ క్లౌడ్ మీడియా చైర్మన్ బ్రహ్మశ్రీ రామకృాఎష్ణ చార్యులు ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఇన్సూరెన్స్ మరియు హెల్త్ విభాగంలో విశేష సేవలందించిన వి. స్వర్ణలత ముత్తూట్ విమెన్ అవార్డుతో గౌరవించబడ్డారు. ఈ సందర్భంగా మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ లయన్ డాక్టర్ బి. విజయ రంగా మరియు లక్ష్మీనారాయణకు కృాఎతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.

## ఘనంగా రియాజ్ పెళ్లిరోజు శుభాకాంక్షలు



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్‌లో సయ్యద్ రియాజ్ పెళ్లి రోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మేడ్చల్‌జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ముహ్మద్ గౌసుద్దీన్ రియాజ్‌కు పుష్పగుచ్చం అందజేసి, సాలువాతో సత్కరించి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. గౌసుద్దీన్‌తో పాటు నరసింహా రాజీవ్‌గాంధీ నగర్ ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుస్తకావిష్కరణ. .



పలు గ్రంధాల ఆవిష్కరన సభలో పీఠాధిపతులు ; నోరి పాల్గొన్నారు త్యాగరాయ గానసభలో ఈ వేడుక జరిగింది: ముషీరాబాద్ మేజర్ న్యూస్

# ఇచ్చిన హామీని నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

## ప్రజాపాలనలో పేదలకు సన్న బియ్యం: కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్,మేజర్ న్యూస్ : పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్నబియ్యం తినే విధంగా సన్న బియ్యం అందించాలని గొప్ప ఆలోచన చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీ, ప్రశాంత్ నగర్ కాలనీ, జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీలలో రేషన్ దుకాణలలో స్థానిక నాయకులతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని పేదలకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉగాది పర్వదినాన రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించడం తెలంగాణ ప్రజలు గర్వించదగ్గ విషయమని అన్నారు. దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించిందని, పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని,ఈ పథకం ద్వారా తెలంగాణలో నిరుపేదలందరికీ లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లక్ష్మయ్య గౌడ్, తిమ్మరాజు, శ్రీను, వెంకటేష్ గౌడ్, నరేష్ నాయక్, జ్యోతి, రాణి, వెంకటేష్, రాజు గౌడ్, విజయ్, శ్రీనివాస్, తిరుపతి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ

హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి, ఎల్బీనగర్ ఇన్చార్జి, ఎల్బీనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మధు యాష్కి గౌడ్ ఆదేశాల మేరకు షాప్ నెంబర్ 683 శ్యామ్ గౌడ్ షాపులో సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ చెందగొని రవీందర్ గౌడ్, మాజీ అధ్యక్షులు గజ్జి శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కారంటోత్ పాండు నాయక్, మెగావత్ గోవర్ధన్ నాయక్, హయత్ నగర్ డివిజన్ సీనియర్ నాయకులు వేముల శ్రీనివాస్, రామావత్ సంతోష్ కుమార్, సభావాడ్ పంతు నాయక్, అలవాల్ కళ్యాణ్, జాటోత్ బాబులాల్, జాటోత్ గణపతి నాయక్, కొర్ర జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ రంగాలలో సువర్ణ పాలనను అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి సతీష్ రెడ్డి




కూకట్ పల్లి మేజర్ న్యూస్, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా పౌష్టిక విలువలు కలిగిన సన్న బియ్యం పంపిణీని రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి సూచన మేరకు కూకట్ పల్లి నియోజకవర్గంలోని కెపిహెచ్బి డివిజన్ లో డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సీఎం ఆదేశాల ప్రకారం రేషన్ దుకాణం ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శేరి సతీష్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వని ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం నిన్నటి బిఆర్ఎస్ రేపటి విఆర్ఎస్ పార్టీ అని అన్నారు. అన్నం అంటే పేదలు కేవలం పండుగల సమయంలో తినే రోజులు పోయాయి అన్నారు. నేడు ప్రతి గృహంలో సన్నబియ్యం ఇది పేదల పక్షం, సంక్షేమ ప్రభుత్వ విజయమన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియమ్మ, రాహుల్ గాంధీ ఆలోచనలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో సువర్ణ పాలనను సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే సంజీవ రావు, ఫణీంద్ర కుమార్, బి బ్లాక్ అధ్యక్షురాలు సంధ్య, రమ్య, యమునా, దేవ సహాయం రవి, కొమ్ము బాబు, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళ నాయకురాలు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు, జై భీమ్, జై రాజ్యాంగం' కార్యక్రమం విజయవంతం

అమీర్ పేట,మేజర్ న్యూస్: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో, ఏఐసీసీ 'జై బాపు, జై భీమ్, జై రాజ్యాంగం' కార్యక్రమాన్ని సనత్నగర్ ఇన్చార్జ్ డాక్టర్ కోట నీలిమ నేతృత్వంలో విజయవంతంగా నిర్వహించారు.మంగళవారం సనత్నగర్, అమీర్పేట్,బేగంపేట్ డివిజన్లలో జరిగింది. ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ సమానత్వం, న్యాయం,రాజ్యాంగ విలువలను పాటిస్తూ.. ప్రోత్సహించాలని సూచించారు.మహాత్మా గాంధీ మరియు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సిద్ధాంతాలను పునరుద్ఘాటిస్తూ, రాజ్యాంగంపై నిబద్ధతను మరింత బలోపేతం చేయలన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు హేమంత్ సింగ్,అనురాగ్,హనీఫ్,చిరంజీవి,రజినీకాంత్,ఎస్ ఎస్ రావు,అబ్బాస్ షరీఫ్,విజయ్ ఎలీషా,సీనియర్ నేతలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## వెల్సన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్విజ్ పోటీలు

షాబాద్ మేజర్ న్యూస్ : షాబాద్ మండల కేంద్రంలోని వెల్సన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఫౌండేషన్ సహకారం తో షాబాద్ మండలం, హైతాబాద్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు జిల్లా స్థాయిలో క్విజ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వెల్సన్ ఫౌండేషన్ సిహెచ్ సార్ హెడ్ కే సురేశ ప్రారంభించారు. కార్యక్రమములో జడ్పీహెచ్ఎస్ హైతాబాద్ హెచ్ఎం. వసంత విద్యార్థుల కు మంచి సందేశం ఇచ్చి సురేశ్తో కలిసి గెలిచిన తిమ్మారెడ్డి గూడ విద్యార్థులకు మొదటి మరియు ఉరెళ్ల విద్యార్థులకు ద్వితీయ బహుమతి ఇచ్చారు.

## హెచ్‌సియూలో విద్యార్థుల అరెస్టును ఖండించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్: హెచ్ సి యు లో పర్యావరణానికి ఎంతో మేలు చేసే 400 ఎకరాల భూమిని ప్రభుత్వం అమ్మడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు చేస్తున్న పోరాటంలో వారిని అమానుష్యంగా అరెస్టు చేయడం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్రంగా ఖండించారు... అక్కడ ఎన్నో జీవరాసులు ,అరుదైన తాబేళ్ళు..జింకలు. .నెమళ్ళు వంటి జంతుజాలానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల తీవ్ర నష్టం చేకూరుతుందని భవిష్యత్ తరాలకు పర్యావరణము అందించాలని ముఖ్య ఉద్దేశంతో విద్యార్థులు చేస్తున్న పోరాటాన్ని పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం పునరాలోచించుకోవాలని సూచించారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



మొయినాబాద్ మేజర్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులమత బేధకారతమ్యాలు లేకుండా మహిళల పాలిట వరంగా అందిస్తున్న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం మొయినాబాద్ తాసిల్దార్ గౌతమ్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాల్లో మొదలుకొని పల్లెటూరు వరకు కుల మత భేదం లేకుండా ప్రజా సంక్షేమమే గేయంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన అన్నారు ముఖ్యంగా మహిళలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ వంటి చెక్కులు నేరుగా లబ్ధిదారులకు చెందుతున్నాయి అన్నారు మొయినాబాద్ మండలంలో 64,7.424 /రూపాయలు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు కాగా మండలంలో అనారోగ్యంతో బాధపడి ఆస్పత్రిలో ఖర్చు కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 14,27,500 / రూపాయలు అందించడం జరిగిందన్నారు ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం లో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో సుమారుగా అన్ని నెరవేరుస్తూనే ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మొయినాబాద్ ఎంపీడీవో సంధ్య డిప్యూటీ తాసిల్దార్ వినోద్ ఆర్ఐ రవీందర్ టిపిసిసి సభ్యులు షాబాద్ దర్శన్ మాజీ సర్పంచ్ నవీన్ మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి మాజీ ఎంపిటిసి బట్టు మల్లేష్ పిఎసిఎస్ చైర్మన్ చంద్ర రెడ్డి మహేందర్ ముదిరాజ్ సాకల గూడెం రాజు బాబురావు తోల్కట్ట జాన్ కాంగ్రెస్ నాయకులు ఆయా గ్రామాల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కొరని రవీందర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )బుద్వెల్ మజీద్ లో బి ఆర్ ఎస్ నాయకుడు కొరని రవీందర్ ఏర్పాటు చేసిన ఇఫ్తర్ విందులో పాలుగోన్నా రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి పాలుగోన్నారు ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో పండగను చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం లో రాజేంద్రనగర్ డివిజన్ ప్రెసిడెంట్ పొరెడ్డి ధర్మారెడ్డి కోలన్ సుభాష్ రెడ్డి జైప్రకాష్ పోయిల జీవనదాస్ కే శ్రీనివాస్ గౌడ్ రమేష్ ముదిరాజ్ పుంజల సాయి గౌడ్ దేవదాస్ మజీద్ కమిటీ మెంబెర్ నయీమ్ మజీద్ శంశీర్ సాదిక్ తదితరులు పాలుగోన్నారు

## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసిపి రంగస్వామి

కొందుర్గు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ను షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి శుక్రవారం తనిఖీ చేశారు. కొందుర్గు పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఎప్పుడైన 100 కాల్ వస్తే ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించాలని తెలిపారు. షాద్‌నగర్ రూరల్ సిఐ నర్సయ్య, ఎస్ఐ రవీందర్ నాయక్ విధుల పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎస్ఐ బాలస్వామి, హెడ్ కనిస్టేబుల్ శ్రీనివాస్, మహిళ కానిస్టేబుల్ పాల్గొన్నారు.